జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 04 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 239 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:12 AM , సూర్యాస్తమయం : 05:53 PM. దిన ఆనందాది యోగము : గదా యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

## డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిందే

**సైబర్ నేరాల పట్ల అత్యున్నత న్యాయస్థానం ఆందోళన**

న్యూఢిల్లీ,నవంబరు3 (ప్రజాజ్యోతి): డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చాలా విస్తృత స్థాయిలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అత్యున్నత న్యాయస్థానం షాక్

మిగతా1 2లో..

## ఆదిలాబాద్ విమానాశ్రయంలో పురోగతి

**700 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం ఆదేశం**

హైదరాబాద్,నవంబరు3 (ప్రజాజ్యోతి): ఆదిలాబాద్‌లో విమానాశ్రయం కోసం భూసేకరణకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఎయిర్ పోర్టు కోసం భూసేకరణ చేయాలని ఆదేశించింది. ఆదిలాబాద్‌లో 700 ఎకరాలు

మిగతా 2లో..

# తెల్లారిన బ్రతుకులు..

# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్
- ప్రమాదంలో 20మంది మృతి
- పులువురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- మృతదేహాలకు పోస్ట్‌మార్టమ్ పూర్తి
- బంధువులకు శవాలు అప్పగింత



రంగారెడ్డి,నవంబర్3(ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని

మిగతా 2లో..

### రాష్ట్రపతి, ప్రధాని మోడీ సంతాపం

- మృతుల కుటుంబాలకు 2లక్షల సాయం ప్రకటన
- ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి
- తక్షణ సహాయక చర్యలకు సీఎం ఆదేశం
- బస్సు ప్రమాద ఘటనపై కేసీఆర్ దిగ్భ్రాంతి
- సంతాపం ప్రకటించిన కేటీఆర్, కవిత

న్యూఢిల్లీ,నవంబరు3 (ప్రజాజ్యోతి): తెలంగాణలోని చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

మిగతా 2లో..



### టిప్పర్ వేగమే కొంప ముంచింది

**ఆర్టీసీ బస్సు డ్రైవర్ తప్పిదం లేదు**
**ప్రకటన విడుదల చేసిన తెలంగాణ ఆర్టీసి**

హైదరాబాద్,నవంబరు3 (ప్రజాజ్యోతి): చేవెళ్ల బస్సు ప్రమాదం ఘటనపై ఆర్టీసీ అధికారులు వివరణ ఇచ్చారు. బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆర్టీసీ ప్రకటన విడుదల చేసింది. టిప్పర్ అతివేగమే ప్రమాదానికి కారణమని దర్యాప్తులో తేలిందని

మిగతా 2లో..

### చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

- అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతోంది
- స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం

హైదరాబాద్,నవంబరు3 (ప్రజాజ్యోతి): చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు

మిగతా 2లో..



# కొడంగల్ నియోజకవర్గంలో గ్రీన్ ఫీల్డ్ కిచెన్

- అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం
- నిర్వాహణకు ముందుకు వచ్చిన అక్షయ పాత్ర ఫౌండేషన్
- నవంబర్ 14న రెండెకరాలలో కిచెన్ నిర్మాణానికి భూమి పూజ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన సంస్థ ప్రతినిధులు

కొడంగల్(ప్రజాజ్యోతి): కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు అక్షయ పాత్ర ఫౌండేషన్ ముందుకు వచ్చింది. సోమవారం ఉదయం అక్షయ పాత్ర పౌండేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. నవంబర్ 14వ తేదీన కొడంగల్ లో నిర్మించ తలపెట్టిన గ్రీన్ ఫీల్డ్ కిచెన్ నిర్మాణానికి భూమి పూజకు రావాలని ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. మధ్యాహ్న భోజనం తయారు చేసేందుకు కొడంగల్ సమీపంలోని ఎన్కేపల్లిలో రెండెకరాల విస్తీర్ణంలో అక్షయ పాత్ర ఫౌండేషన్ గ్రీన్ ఫీల్డ్ కిచెన్ నిర్మించనుంది. గ్రీన్ ఫీల్డ్ కిచెన్ లో వండిన భోజనాన్ని నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలకు సరఫరా చేస్తారు. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనానికి ఒక్కో విద్యార్థికి రూ.7 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తోంది. నాణ్యమైన

మిగతా 12లో..



### మెడికల్ పీజీ విద్యలో 85శాతం లోకల్ విద్యార్థులకే

**జీవోలు విడుదల చేసిన ప్రభుత్వం**

హైదరాబాద్,నవంబరు3 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో మెడికల్ పీజీ విద్య యాజమాన్య కోటాలో 85 శాతం సీట్లు ఇక తెలంగాణ విద్యార్థులకే దక్కనున్నాయి.

మిగతా 12లో..

**ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో బీఆర్ఎస్ రాజకీయం చేయడం సరికాదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా మన్నెవారిపల్లెలో పర్యటించిన ముఖ్యమంత్రి, హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న హెలికాప్టర్, ఆధునాతన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని అన్నారు. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని అన్నారు. ఈ పనులపై రాజకీయం చేయవద్దని కోరారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని అన్నారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు పనుల అంచనా విలువ రూ. 1,986 కోట్లు అని, రెండు దశాబ్దాల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడే నాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయిందని చెప్పారు.**

# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బీసీ పడావు

- పదేళ్లలో పనులు చేయలేకపోయిన కేసీఆర్
- కమిషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ
- ఇప్పుడేమో హరీష్ రావు అవాకులుచవాకులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- టన్నెల్ నిర్మాణపనులపై సీఎం రేవంత్ పరిశీలన



నాగర్‌కర్నూల్, నవంబర్3 (ప్రజాజ్యోతి): రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై

మిగతా 2లో..

### పత్తి కొనుగోళ్లలో సీసీఐ నిబంధనలు మార్చాలి

**కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు లేఖ**

హైదరాబాద్, నవంబర్3 (ప్రజాజ్యోతి): పత్తి కొనుగోళ్లలో సీసీఐ విధించిన నిబంధనలు మార్చాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయాలన్న సీసీఐ కొత్త నిబంధన నేపథ్యంలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్, సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్ గుప్తాకు లేఖ రాశారు. సాధారణంగా ఇప్పటి వరకు ఎకరాకు

మిగతా 2లో..

### కోదండరామ్‌తో మంత్రుల భేటీ

**జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు తెజస మద్దతు**

హైదరాబాద్, నవంబరు3 (ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ బైపోల్ లో కాంగ్రెస్ కు టీజేఎస్ మద్దతివ్వడాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. షేక్ పేట డివిజన్ బూత్ ఇన్ చార్జ్ లతో మంత్రి వివేక్, అజారుద్దీన్ , కొండా సురేఖ, టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం సమావేశం అయ్యారు. ఈ

మిగతా 12లో..

# పేదలపై బుల్‌డోజర్లు అడ్డుకుందాం

- కారు, బుల్డోజర్‌కు మధ్యపోటీ
- జూబ్లీహిల్స్‌లో సునీతను గెలిపించాలి
- రేవంత్ హయాంలో అన్నీ లూటిఫికేషన్‌లే
- బోరబండ రోడ్‌షోలో కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,నవంబరు3 (ప్రజాజ్యోతి): పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు రాకూడదంటే సునీతమ్మను గెలిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. కారు, బుల్డోజర్ల మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. బుల్డోజర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ బోరబండలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. వినాయక నగర్, ఎస్పార్టీ నగర్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా హాజరయ్యారు. కిలోమీటర్‌ల మేర ఇసుకేస్తే రాలనంత మందితో నిండిపోయింద ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. హైడ్రా బాధితుల బాధను చూస్తే ప్రతి ఒక్కరికి కళ్లల్లో నీళ్లు వస్తాయన్నారు. హైడ్రా పేరుతో వేలాది మంది

మిగతా 2లో..

# సంపాదకీయం

## జూబ్లీహిల్స్ గెలుపోటములతో ఒరిగేదేమిటి ?

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇప్పుడు మూడు పార్టీలకు సవాల్‌గా మారింది. ఈ రాష్ట్రంలో రెండు పార్టీల పాలన ముచ్చటను ప్రజలు చూశారు. ఇక బిజెపి పాలన ఎలా ఉంటుందో పెద్దగా చెప్పనక్కరలేదు. అయినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎవరు గెలిచినా పెద్దగా పొడిచేదేమీ లేదు. కాకపోతే రాజకీయ పార్టీలు ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకుంటున్నాయి. దీంతో ఇక్కడ పోటీ ప్రతిష్టాతకంగా మారింది. గెలవాలని కాంగ్రెస్, మళ్లీ గెలవాలని బిఆర్ఎస్, గెలిస్తే సత్తా చాటొచ్చని బిజెపిలు తహతహలాడుతున్నాయి. ఈ ఉప ఎన్నిక ఫలితం తో ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు ఉండదు. అలాగే రాజకీయంగా కూడా పెద్దగా వచ్చే మార్పుల ఏవీ ఉండకపోవచ్చు. ఈ ఉపఎన్నికలో ఇచ్చే తీర్పు మీద యావత్ తెలంగాణ రకరకాలుగా విశ్లేషణలు చేయడానికి ఉపయోగపడుతుంది. ఫలితం తరవాత ఎవరి విశ్లేషణలు వారికి ఉంటాయి. ముఖ్యంగా బిఆర్ఎస్ పదేండ్ల పాలనకు, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య తేడాను విశ్లేషించే అవకాశం వస్తుంది. అలాగే జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞత ప్రదర్శించినా ఈ ముగ్గురిలో ఎవరో ఒకరికి ఓటేయక తప్పదు. తెలంగాణ సమాజం కూడా ఈ ఉప ఎన్ని ఫలితంలో ఏదో జుగుతుందని ఆశించడం లేదు. ఇది కేవలం రాజకీయ పార్టీలు తమ బలాబలాలను విశ్లేషించుకోవడానికి, పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడానికి పనికివస్తుంది. ఈ ఉప ఎన్నిక కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన ఎన్నికగా గుర్తించాలి.. మొత్తం తెలంగాణ రాజకీయాలను మలుపుతిప్పే ఎన్నిక అస్సలు కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ రెండేండ్ల పాలన మీద జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు ఉండబోతుందన్న వాదనల్లో నిజం కడా లేదు. ఎందుకంటే అక్కడున్న మూడు పార్టీల్లో ఒకరిని గెలపించక తప్పదు. ప్రభుత్వ విధానాన్ని తెలియజెప్పే ఎన్నికగా అస్సలు చూడడానికి లేదు. పేద, ధనిక, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వం మీద ఆగ్రహం ఉంటేగింటే రోడ్ల మీదికి వచ్చి నిరసన తెలియజేయడం చూస్తున్నాం. అలా నిరసనలు తెలియ చేస్తున్న వారికి ఈ ఎన్నికల్లో ఓటేసే వారికి మధ్య సారూప్యం ఉండదు. ఉపఎన్నికలు లేదా ఇతర ఎన్నికల్లో తమ ఓటు ద్వారా ఒక బలమైన సందేశం ఇచ్చే అవకాశం అన్నది గతం. ఇప్పుడు ప్రజలు కూడా మారారు. ఎవరు డబ్బులు ఇస్తే వారికి ఓటేస్తున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు, రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడా ఏమిటనే దానిమీద ఈ ఉప ఎన్నిక ఫలితాన్ని చూపి నిర్ణయించలేదం. తెలంగాణ రాజకీయాలపై ఇప్పటికే ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతున్నది. కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా ప్రజల్ల గణనీయమైన మార్పులు తెచ్చే అవకాశాలు కనిపించడం లేదు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. దుబరా ఖర్చులతో రాష్ట్రాన్ని దివాలా తీయించారు. అనేక పథకాలతో డబ్బుల పందేరం చేశారు. సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్తు సహా అన్ని రంగాల్లో పంపకాల మీద కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించారు. తన పాలన కాలంలో తెలంగాణను పూర్తిగా దోపిడీ చేసయడంపైనే ఫోకస్ చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను గుదిబండగా మార్చారు. డబ్బుల సకాలంలో చెల్లించకపోవడంతో ఇప్పుడు వారు ఆందోళనకు దిగారు. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి కంట్రాక్టర్లకు దోఇపెట్టారు. తద్వారా సొంత లాభం చూసుకున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గురుకుల విద్యాలయాలు, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ వంటి పథకాలు దుబరాఆ పథకాలుగా, దోపిడీ పథకాలుగా నిలిచాయి. ఇక ఇవన్నీ గమనించే ప్రజలు బిఆర్ఎస్‌ను దూరం పెట్టారు. కాంగ్రెస్ వచ్చి కూడా పెద్దగా ఒరగబెట్టిందేమీ లేదు. ఆరు గ్యారెంటీల పేరుతో అలవికాని హామీలివ్వడంతో గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు కూడా పెద్దగా ప్రజల జీవితాలను మార్చలేకపోతున్నాయి. అప్పనంగా దోచిపెట్టే నడదు బదిలీ పథకాలతో ఓట్ల వేటలో పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో కాలయాపన చేస్తోంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇద్దిర పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గురుకుల విద్యాలయాల నిర్వహణలో ఘోర వైఫల్యాలను చూస్తున్నాం. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక శాఖలో బిల్లుల మంజూరు విషయంలో పర్సంటేజీల గురించి కథలు కథలుగా చెప్పుకునే పరిస్థితి వచ్చింది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నేపథ్యం గురించి పలు విమర్శలు ప్రచారంలో ఉన్నాయి. బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నా వారు గెలిచి చేసేదేమీ లేదు. ప్రధానంగా ఈ రెండేండ్ల కాంగ్రెస్ పాలన చూసిన తర్వాత, అద్భుతంగా నడుస్తున్న కేసీఆర్ పాలనను దూరం చేసుకున్నామనే భావన తెలంగాణ ప్రజల్లో కలుగుతున్నదని, అందువల్ల తమకే మళ్లీ ఓటాయని బిఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఓటర్లు ఇంకా చైతన్యాన్ని ప్రదర్శించి ఓటేయాల్సి ఉంది. ఎవరికి వేసినా ముగ్గురు మాత్రమే కనిపిస్తున్నారు. ఈ మూడు పార్టీలు చెల్లని పార్టీలని తేలిపోయింది. అందువల్ల ఇక్కడ ఎవరు గెలిచినా, ఆయా పార్టీలకు తప్ప ప్రజలకు లాభం లేదు.

## టిప్పర్ వేగమే కొంప ముంచింది

మొదటిపేజీ తరువాయి..

చెప్పింది. రోడ్డు మలుపులో అతివేగం వల్ల టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడని, ప్రమాదానికి ఆర్టీసీ బస్సు గానీ, బస్ డ్రైవర్ కారణం కాదని స్పష్టం చేసింది. బస్ పూర్తి ఫిట్‌నెస్‌తోనే ఉందని.. డ్రైవర్ సర్వీసు రికార్డులోనూ గతంలో యాక్సిడెంట్లు లేనట్లు తేలిందని చెప్పింది. రోడ్డు మలుపు వద్ద అతి వేగంతో ఉన్న టిప్పర్ డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం ఈ దుర్ఘటన జరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లుగా సంస్థ పేర్కొంది. సోమవారం తెల్లవారు జామున 4.40 గంటల ప్రాంతంలో తాండూరు నుంచి బయలుదేరిన ప్రైవేట్ హైర్ ఎక్స్‌ప్రెస్ బస్‌ను ఇందిరానగర్ సమీపంలో కంకర లోడ్‌తో ఎదురుగా వచ్చిన టిప్పర్ ఢీకొట్టిన విషయం తెలిసిందే. దాంతో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. టిప్పర్ లారీ ఢీకొట్టడం బస్‌పై ఒరిగిపోవడంతో అందులో ఉన్న కంకర అంతా బస్‌లో ఉన్న ప్రయాణికులపై పడిపోయింది. దాంతో ఎక్కువ మంది ప్రయాణికులు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో బస్ డ్రైవర్ దస్తగిరి సైతం ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం తర్వాత ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రో షా ఖాన్, ఆపరేషన్స్ ఇన్‌చార్జి ఈడీ శ్రీధర్, రంగారెడ్డి రీజినల్ మేనేజర్ శ్రీలత, ఇతర సీనియర్ అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను ముమ్మరం చేసినట్లు వివరించింది. గాయపడిన 25 మందికి మెరుగైన చికిత్స అందించాలని అధికార బృందం, అక్కడి డాక్టర్లను కోరిందని చెప్పింది. చనిపోయిన 19 మందిలో 5 గురు మహిళలు, 14 మంది పురుషుల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి వారి బంధువులకు అప్పగించడం జరిగిందని చెప్పింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మృతి చెందిన వారికి ఒక్కొక్కరికి ప్రభుత్వం తరుపున రూ.5 లక్షలు, ఆర్టీసీ నుంచి రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు తెలిపింది. గాయపడిన వారికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించిందని.. అలాగే, వాహనం ఇన్సురెన్స్ పాలసీ ద్వారా బాధితులకు తగిన మొత్తంలో పరిహారం చెల్లించడం చెప్పింది.

## రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బీసీ పడావు



మొదటిపేజీ తరువాయి..

మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లెలో పర్యటించిన సీఎం.. హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమిషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమిషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పత్తి కొనుగోళ్లలో సీసీఐ నిబంధనలు మార్చాలి

మొదటిపేజీ తరువాయి..

12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేస్తుండగా.. ఎకరాకు 11.74 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడులు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ల నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ఇచ్చిందని ఆ లేఖలో ప్రస్తావించారు. ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధన పత్తి రైతులకు నష్టం చేసేలా ఉంది. తేమ శాతం విషయంలో 20శాతం వరకు ఉన్నా సరే పత్తి పంట సీసీఐ కొనుగోలు చేయాలి. కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన లేకపోవడం వల్ల కూడా పత్తి రైతులకు ఇబ్బందులు తలెత్తాయి.
రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని 7 క్వింటాళ్ల నిబంధన ఎత్తి వేసి పాత పద్ధతిలో పత్తి కొనుగోళ్లు చేయాలి. జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని మంత్రి తుమ్మల కేంద్రానికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం పట్ల కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసగాళ్లు తమకు తాము భద్రతా సిబ్బందిగా, కోర్టు అధికారులుగా, ప్రభుత్వాధికారులు పరిచయం చేసుకుని బెదిరింపులకు పాల్పడు తున్నారు. ఆడియో, వీడియో కాల్స్‌తో బాధితులను పీడిస్తున్నారు. బాధితులను కాల్స్‌తో బందీలుగా చేసి .. డబ్బులు చెల్లించేలా వత్తిడి తెస్తున్నారు. చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, ఉజ్వల్ భుయాన్, జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం డిజిటల్ అరెస్టు కేసులపై విచారణ చేపట్టింది. ఈ విషయంలో కోర్టుకు సూచనలు చేసేందుకు అమికస్ క్యూరీని నియమించారు. కేంద్ర హోంశాఖ, సీబీఐ సమర్పించిన రెండు నివేదికలను కోర్టు పరిశీలించింది. డిజిటల్ అరెస్టుతో బాధితుల నుంచి సైబర్ నేరగాళ్లు సుమారు మూడు వేల కోట్లు వసూల్ చేయడం షాకింగ్‌గా ఉందని, బాధితుల్లో సీనియర్ సిటిజన్లు ఉన్నారని, ఒకవేళ ఇలాంటి కేసుల్లో కఠినమైన ఆదేశాలు ఇవ్వకుంటే, ఈ సమస్య మరింత జఠిలంగా తయారు అవుతుందని ధర్మాసనం పేర్కొన్నది. జుడిషియల్ ఆదేశాలతో భద్రతా ఏజెన్సీలను బలోపేతం చేయాలని, ఇలాంటి కేసులపై ఉక్కుపాదం మోపాలని కోర్టు పేర్కొన్నది. డిజిటల్ అరెస్టుల కేసులపై నవంబర్ 10వ తేదీ మళ్లీ విచారణ చేపట్టనున్నారు. అమికస్ క్యూరీ ఇచ్చే సూచనల ఆధారంగా కొన్ని ఆదేశాలు ఇవ్వనున్నట్లు కోరింది. సిండికేట్ నేరగాళ్లు ఆఫ్‌షోర్ లొకేషన్ల నుంచి ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని సీబీఐ తన రిపోర్టులో చెప్పినట్లు జస్టిస్ కాంత్ పేర్కొన్నారు. కేంద్రం, సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. కేంద్ర హోంశాఖకు చెందిన సైబర్ డివిజన్ ఇలాంటి కేసుల్ని డీల్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హర్యానాకు చెందిన ఓ మహిళ సీజేఐ బీఆర్ గవాయ్‌కి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసును వాదిస్తున్నారు. తప్పుడు కోర్టు ఆదేశాలను చూపిస్తూ నేరగాళ్లు ఫ్రాడ్‌కు పాల్పడినట్లు ఆమె ఆరోపించింది. ఆ వృద్ధ మహిళ నుంచి నేరగాళ్లు కోటికిపైగా లూటీ చేశారు. సీబీఐ, ఈడీ, జుడిషియల్ అధికారులమని చెప్పి ఆడియో, వీడియో కాల్స్‌తో బెదిరించారని ఆమె పేర్కొన్నది. అంబాలాలో ఈ ఘటనపై రెండు కేసులు నమోదు అయ్యాయి.

## చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

మొదటిపేజీ తరువాయి..

అమలవుతుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, డస్టును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు.

## రాష్ట్రపతి, ప్రధాని మోడీ సంతాపం

మొదటిపేజీ తరువాయి..

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై దిగ్భ్రాంతి చెందారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు.

# తెల్లారిన బ్రతుకులు..

మొదటిపేజీ తరువాయి..

మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్–బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల–వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంజరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల–వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

## ఆదిలాబాద్ విమానాశ్రయంలో పురోగతి

మొదటిపేజీ తరువాయి..

సేకరించాలని కలెక్టర్‌ను ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు ప్రభుత్వం ఆమోదించింది. కేంద్రవిమాన యాన సంస్థ కూడా మొగ్గుచూపింది. రాష్ట్రంలోని వరంగల్, ఆదిలాబాద్‌లలో బ్రౌన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను రానున్న రెండేళ్లలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. భూసేకరణకు సంబంధించిన అన్ని ప్రక్రియలు పూర్తి కాగానే పనులు ప్రారంభించడానికి ఏఏఐ సిద్ధమవుతోంది. ఇప్పటికే వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి కావాల్సిన భూసేకరణ పూర్తి కావొచ్చింది. ఇక్కడ అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు రూ.205 కోట్లను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఆదిలాబాద్‌లోనూ బ్రౌన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి భారత వాయుసేన అంగీకారం తెలుపడంతో ఏఏఐ రాబోయే రెండేళ్లలో ఎయిర్‌పోర్ట్‌ను అభివృద్ధి చేయడానికి సిద్ధమవుతోంది. ఈ రెండు విమానాశ్రయాలను 2027 జూన్ నాటికి అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. కాగా, స్థానిక పరిస్థితులను బట్టి 2027 డిసెంబరులోగా అందుబాటు లోకి తెస్తామని కేంద్రం గతంలో తెలిపినట్లు సమాచారం.

## పేదలపై బుల్‌డోజర్లు అడ్డుకుందాం

మొదటిపేజీ తరువాయి..

ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చిందని కేటీఆర్ అన్నారు. హైడ్రా అనే రాక్షసి మాయం కావాలంటే ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేయాలని సూచించారు. ప్రతి పేద వాడికి మేం అండగా నిలబడతాం.. బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటామని స్పష్టం చేశారు. సునీతమ్మకు అండగా నేనున్నా.. కేసీఆర్ ఉన్నారు.. పక్కనే తెలంగాణ భవన్ ఉందని తెలిపారు. అర్ధరాత్రి ఫోన్ చేసినా అర్ధగంటలో మీ వద్దకు వస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వాళ్లు భయపెడితే.. మేం వచ్చి వాళ్ల సంగతి తేలుస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ తిరిగి ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. ఒక్కరిని కూడా మోసం చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విడిచిపెట్టలేదని అన్నారు. కాంగ్రెస్ హామీలు ఇచ్చి రెండే÷–ళ్లైంది.. ఇంకా అమలు కావట్లేదని తెలిపారు. స్కూటీలు రాలేదు.. ఇందిరమ్మ ఇల్లు రాలేదు.. రూ.4వేలు పెన్షన్ రాలేదు.. ఏ ఒక్క హామీ అమలు కాలేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇస్తేనే 160 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. రేవంత్‌కు ఒక్క ఛాన్స్ ఇస్తే పేదల ఇళ్లు కూలగొట్టారు.. మహిళలను మోసం చేశారని.. హైదరాబాద్‌ను బర్బాద్ చేశాడు.. రియల్ ఎస్టేట్‌ను నాశనం చేశారు.. ఫస్ట్ ప్లేస్‌లో ఉన్న తెలంగాణను లాస్ట్ ప్లేస్‌కు దిగజార్చారని అన్నారు. రైతులను, కౌలు రైతులను, రైతు కూలీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. ఢిల్లీకి పంపేందుకు పైసలు ఉన్నాయి కానీ.. పేదలకు ఇచ్చేందుకు మాత్రం పైసలు లేవని విమర్శించారు. రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకునేందుకు రూ.100 కోట్లు రాహుల్ గాంధీకి పంపిస్తున్నారని అన్నారు. తమ వద్ద నిధులు లేవని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని తెలిపారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బహిరంగంగా ఈ మాటలు చెప్పారని చెప్పారు. మరో ఎమ్మెల్యే వంద కోట్లు కావాలంటూ ప్రపంచ బ్యాంక్‌కు అప్లికేషన్ పెట్టుకున్నారని తెలిపారు. కంటోన్మెంట్‌లో రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారన్నారు. ఇప్పటి వరకు ఆ నియోజకవర్గానికి ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. అక్కడ చేయని అభివృద్ధి.. జూబ్లీహిల్స్ ఎలా చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు రూ.4వేలు ఇస్తామని చెప్పి మాట తప్పారని కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.


## డాక్యుమెంట్ పోయినది

నేను అనగా షేక్ అలీ సాహెబ్ నార్సింగి నుండి గోల్కొండ బైక్‌పై వెళ్తుండగా మార్గ మధ్యలో డాక్యుమెంట్ పేపర్లతో కూడిన బ్యాగ్ పోయినవి. ప్లాట్ నం.. 91, 92, C23, C24, C31, C32, C32A, సర్వే నం.. 194/A, 253, 255, 256, 257, 259 & Plot Doc No. 19292/2005, 19293/2005, 19294/2005, 19295/2005.

# పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**– జిల్లా కలెక్టర్ కూమార్ దీపక్. . . – సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం**







**తాండూర్ నవంబర్ 03( ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని, నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు కలెక్టర్ కూమార్ దీపక్ సూచించారు. సోమవారం బెల్లంపల్లి మార్కెట్ యార్డులోని తాండూర్ మండలం రేపాల్లివాడ గ్రామ శివారులోని మహేశ్వరి జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం క్వింటాల్పత్తికి రూ. 8,110 కనీస మద్దతు ధర నిర్ణయించిందని, ప్రైవేట్ మార్కెట్ ధర రూ. 6,500గా ఉందని తెలిపారు. ఈరోజు జిన్నింగ్ బిల్లుకు వచ్చిన వాహనాలో ఉన్న పత్తి మైచర్ చూడగా 20 నుంచి 30 వరకు రావడంతో సిసిఐ అధికారులు కోనుగోలు చెయారు, పత్తిని అరబెట్టుకొని 8 నుంచి 12 లోపు ఉన్న పత్తిని తీసుకుని రావాలని రైతులకు కలెక్టర్ సూచించారు.

దీంతో రైతులు ఆవేదన తో నెల రోజులు ఆరబెట్టిన 8 నుంచి 12 లోపు మైచర్ కు రావడం కష్టమని ఇలా అయితే పడించిన పంటను సిసిఐకి రైతులు అమ్ముకోవడం కుదరదని కలెక్టర్ తో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లు యజమానులు ఈరోజు వచ్చిన పత్తిని ఎలాగోలా కొనుగోలు చేసి మిగతా రైతులకు మైచర్ వచ్చే విధంగా చూడాలని రైతులకు తెలుపాలని కలెక్టర్ ఆదేశించారుఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ మేనేజర్ షాబుద్దీన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, బెల్లంపల్లి ఏ డి ఏ రాజ నరేంద్ర, తాండూర్ తహసిల్దార్ యు జ్యోత్స్న, తాండూర్ మండల వ్యవసాయ శాఖ అధికారి కే సుష్మ, తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్,ఏఈవోలు శంకర్, ధనలక్ష్మి, వెంకటేష్, ఆర్ ఐ ఎజాజుద్దీన్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్చందర్, తాండూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఈసా, నాయకులు స్వామి, మాసాడి తిరుపతి.మహేశ్వరి జిన్నింగ్ మిల్ నిర్వాహకులు, పత్తి రైతులు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వ్యాపార విస్తరణలో భాగంగా మరో జాతీయ పరిశోధన సంస్థతో సింగరేణి ఒప్పందం



- జవహర్ లాల్ నెహ్రూ అల్యూమినియం రీసెర్చ్ డెవలప్మెంట్ అండ్ డిజైన్ సెంటర్ తో ఒప్పందం
- సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పరిశోధనకు ఇదొక ముందడుగు
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

**మంచిర్యాల, 3, నవంబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా పలు పరిశోధనా సంస్థలతో కూడా అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటోందని సింగరేణి ప్రాంతంలో ఓబీ, ఫ్లైయాష్‌లోని రేర్ ఎర్త్ ఎలిమెంట్ల వెలికితీతకు పరిశోధనతో దేశ, విదేశాల్లో కీలక ఖనిజ వ్యాపారాల పరిశోధనలకు పరస్పర సహకారంతో ముందుకు పోతున్నదని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలి పారు సోమవారం నాగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న కేంద్ర గనుల శాఖ అనుబంధ స్వతంత్ర పరిశోధన సంస్థ అయిన జవహర్లాల్ నెహ్రూ అల్యూమినియం రీసెర్చ్ డెవలప్మెంట్ అండ్ డిజైన్ సెంటర్ వారితో కీలక ఖనిజాలు, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికి, విస్తరణ తదితర అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించి సమాచారం అందించడానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కలిసి పనిచేయడానికి ఒక ఒప్పందం కుదిరింది. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సీఎండీ ఎన్.బలరామ్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ డైరెక్టర్(పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు, పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహోత్రి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఒప్పందం ఉద్దేశాలను వివరించారు.. ఇప్పటికే జాతీయ స్థాయిలో కీలక ఖనిజాలు రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ పరిశోధన రంగంలో దశాబ్దాల అనుభవం గల ప్రభుత్వ పరిశోధనా సంస్థలతో సాంకేతిక సహాయం, పరస్పర సహకారంతో వ్యాపార భాగ్యస్వామ్యంతో ముందుకు వెళ్లేందుకు నిర్ణయించామన్నారు. తాము ఒప్పందం కుదుర్చుకున్న జెఎన్ఏఆర్‌డిడిసి సంస్థ అల్యూమినియం రంగంలోనూ, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, కీలక ఖనిజాలపై పరిశోధనలు చేస్తూ పలు జాతీయ సంస్థలకు సాంకేతిక సహాయం అందిస్తోందని, అలాగే ఈ రంగాలలో వర్క్ షాపులు, అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఈ సంస్థతో దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. దేశంలోనే కాక విదేశాలలో కూడా సింగరేణి సంస్థ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ రంగం లోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలలో పరిశోధనలకు ఖనిజాల ఉనికి తదితర అంశాలు కచ్చితంగా నిర్ధారించుకోవడానికి ఈ పరిశోధన సంస్థ సహకారాన్ని తీసుకుంటామన్నారు. సింగరేణి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ గనుల్లో లభ్యమయ్యే ఓవర్ బర్డెన్‌లో, ఎస్టీపీపీలోని ఫ్లైయాష్ లో సింగరేణి సమీప ప్రాంతాల్లోని గుట్టల్లో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికి ప్రాథమికంగా నిర్ధారించబడిందని, దీనిపై లోతుగా పరిశీలించడానికి ఈ సంస్థ సహకారం తీసుకుంటా మన్నారు. భూ విజ్ఞాన శాస్త్రం, ఖనిజ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉంటుందని తెలిపారు. వారి పరిశోధన శాలలను కూడా వినియోగించుకోవడానికి వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ అనుపమ్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. సింగరేణి తో ఒప్పందం కుదరటం ఎంతో ఆనందంగా ఉందని, సింగరేణికి మైనింగ్‌లో అపారమైన అనుభవం ఉందని, ఈ అనుభవంతో కీలక ఖనిజ రంగంలోనూ కచ్చితంగా రాణించగలదని అభిప్రాయపడ్డారు. తమ ఒప్పందం పరస్పరం లాభదాయకంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, తిరుమలరావు, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎంలు రాందాస్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సిఎంపిఎఫ్ వ్యవస్థలో మెరుగుదల పారదర్శకత కోసం ఆన్‌లైన్ ఏర్పాట్లు చేయాలి

**– భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) బొగ్గు పరిశ్రమ ఇంచార్జ్ కే.లక్ష్మణ్ రెడ్డి – కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శితో సమావేశం**

**మంచిర్యాల, 3, నవంబర్ (ప్రజాజ్యోతి) :** బొగ్గు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సిఎంపిఎఫ్ వ్యవస్థలో మెరుగుదల, పారదర్శకత కోసం ఆన్‌లైన్ ఏర్పాట్లు చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్ ) బొగ్గు పరిశ్రమ ఇంచార్జ్ కే.లక్ష్మణ్ రెడ్డి కోరారు. భారతీయ మజ్దూర్ సంఘ్ ((బిఎంఎస్) బొగ్గు పరిశ్రమ ఇన్‌చార్జ్ లక్ష్మణ్ రెడ్డి, బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి అలాగే సిఎంపిఎఫ్ (బొగ్గు గనుల ప్రావిడెంట్ ఫండ్) ట్రస్ట్ చైర్మన్ విక్రమ్ దేవ్‌దత్‌తో ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో, బొగ్గు కార్మికులకు సంబంధించిన ముఖ్యమైన సమస్యలను ఇంచార్జ్ కే లక్ష్మణ్ రెడ్డి వివరంగా చర్చించారు మరియు అనేక ముఖ్యమైన సంస్కరణ చర్యలపై మంత్రిత్వ శాఖ దృష్టిని ఆకర్షించారు. సిఎంపిఎఫ్ కార్యాలయాల్లోని అనేక విధానాలు ఇప్పటికీ సంక్లిష్టంగా మరియు సమయం తీసుకునేవిగా ఉన్నాయని, దీనివల్ల కార్మికులు తమ బకాయిలను పొందడం కష్టమవుతుందని రెడ్డి పేర్కొన్నారు. అన్ని సిఎంపిఎఫ్ సేవలను పూర్తిగా ఆన్‌లైన్, పారదర్శక వ్యవస్థగా మార్చాలని, తద్వారా కార్మికులు తమ ప్రయోజనాలను ఎటువంటి ఇబ్బంది లేకుండా మరియు సకాలంలో పొందగలరని ఆయన డిమాండ్ చేశారు. అన్ని ప్రాంతీయ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి అర్హత కలిగిన అధికారులు మరియు సిబ్బందిని నియమించాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ప్రాంతీయ కార్యాలయాల్లో ఖాళీ పోస్టుల భర్తీ త్వరలో నియామకం జరగాలన్నారు. బొగ్గు కార్యదర్శితో జరిగిన సమావేశంలో కే లక్ష్మణ్ రెడ్డి ఇటీవలి సంవత్సరాలలో, ధన్‌బాద్, అసన్సోల్, రాంచీ మరియు సింగ్రౌలితో సహా దేశవ్యాప్తంగా వివిధ బొగ్గు క్షేత్ర ప్రాంతాలలోని సిఎంపిఎఫ్ కార్యాలయాల వద్ద కార్మికుల ఆందోళనలకు వ్యతిరేకంగా అఖిల భారతీయ కథన్ మజ్దూర్ సంఘ్ (ఎబికెఎంఎస్) విస్తృత నిరసనలకు నాయకత్వం వహించిందని గుర్తు చేసుకున్నారు. ఈ నిరసనలలో డిఎచ్ఎఫ్ఎల్ సుమారు 728 కోట్ల దుర్వినియోగానికి వ్యతిరేకంగా తీవ్ర వ్యతిరేకత ఉంది, దీని ఫలితంగా భారత ప్రభుత్వం సిబిఐ దర్యాప్తు కోసం డిమాండ్ చేయబడిందని , బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారులు ప్రాంతీయ కార్యాలయాలను తనిఖీ చేయనున్నారని, కార్మికుల ప్రయోజనాలను కాపాడటానికి భారతీయ మజ్దూర్ సంఘ్ మరియు అఖిల భారతీయ కథన్ మజ్దూర్ సంఘ్ అవిశ్రాంతంగా పోరాడుతున్నాయని, కొనసాగిస్తామని అయన తెలిపారు. పదవీ విరమణ చేసిన కార్మికులు కూడా సకాలంలో ప్రయోజనాలను పొందగలిగేలా కార్మికుల సామాజిక భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయాలని ఆయన బొగ్గు మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేశారు. అఖిల భారతీయ కథన్ మజ్దూర్ సంఘ్ జనరల్ సెక్రటరీ సుజీత్ సింగ్, ఆశిష్ మూర్తి, కెకె సింగ్, మాధవ్ సింగ్, ఉమేష్ సింగ్, మాధవ్ నాయక్, రంజన్ బెహెరా మరియు ఆల్ ఇండియా మైన్ వర్కర్స్ యూనియన్/భారతీయ మజ్దూర్ సంఘ్ సభ్యులందరూ క్షేత్ర స్థాయిలో పనిని పర్యవేక్షించడానికి మంత్రిత్వ శాఖ తన అధికారులు ప్రాంతీయ కార్యాలయాలకు కాలానుగుణంగా తనిఖీలు చేసేలా చూడాలని కూడా ఆయన కోరారు. సిఎంపిఎఫ్ ఉద్యోగులకు కొత్త సాంకేతికతలు, నిబంధనలపై అవగాహన కల్పించడానికి హైదరాబాద్ కార్యాలయాన్ని శిక్షణా కేంద్రంగా అభివృద్ధి చేయాలని లక్ష్మ రెడ్డి ప్రతిపాదించారు. ఈ కార్మికుల ఆందోళనలు మరియు ప్రతిపాదిత సంస్కరణలను వివరిస్తూ రెడ్డి బొగ్గు కార్యదర్శికి డిమాండ్లతో కూడిన వివరణాత్మక మెమోరాండంను ఈ సందర్భంగా సమర్పించారు, దీనికి కార్యదర్శి విక్రమ్ దేవదత్ అన్ని అంశాలపై తగిన చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. బిసిసిఎల్ , ఈసిఎల్, సిసిఎల్ , నార్తర్న్ కోల్‌ఫీల్డ్స్‌తో సహా బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని సిఎంపిఎఫ్ కార్యాలయాలలో సమగ్ర సంస్కరణల అవసరాన్ని అధికారులు నొక్కిచెప్పారు, ఇన్‌ఛార్జ్ లక్ష్మ రెడ్డి ప్రయత్నాలను కార్మికుల ప్రయోజనాలను కాపాడే ప్రయత్నంగా పరిగణించారని మరియు కార్మికుల కోసం నిరంతరం పోరాడటానికి వారి నిబద్ధతను అధికారులు పునరుద్ఘాటించారు.

# తక్షణమే బిసిల బిల్లులు శీతా కాల పార్లమెంట్ సమావేశంలో ప్రవేశ పెట్టి 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

**బజార్ హత్నూర్, నవంబర్ 3(ప్రజా జ్యోతి):** 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి రథ సారథులు అయిన జస్టిస్ ఈశ్వరయ్య, తెలంగాణ బిసి ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు (ఐఏఎస్ రిటైర్డ్ అధికారి) టి.చిరంజీవులు, తెలంగాణ పొలిటికల్ ఫ్రెండ్ రాష్ట్ర అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ పులుపు మేరకు సోమవారం రోజు ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోతహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్కు ఒక వినతిపత్రంను అఖిల పక్షం మండల బిసి నాయకులు అంద జేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బిల్లు నెంబర్ మూడు & నాలుగుల ద్వారా గత మార్చి 2025లో బీసీలకు



విద్యా,ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు 42 శాతానికి పెంచితే ఆమో దించింది. ఈ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందిన తరువాత కేంద్రానికి పంపబడి ఏడు నెలల కాలం పూర్తి అయి, కేంద్రం వద్ద తొమ్మిదో షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నదని తెలిపారు. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపైఒత్తిడితీసుకు రావాలని కోరారు. ఈ అంశంలో రాష్ట్రం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాలలో ఈ బిల్లును తొమ్మిదో షెడ్యూల్ చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బజార్ హత్నూర్ మండల డిఎస్పి పార్టీ నాయకులు సర్కిల్ నరేష్,గంగయ్య బిజెపి మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, మండలకాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జల్కె పాండురంగ్, కాంగ్రెస్ నాయకులు విట్టల్, బత్తిని కిషన్, బి ఆర్ ఎస్ నాయకులు చిలుకూరి సాయి కృష్ణ,షేక్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసమే ఉల్లాస్ కార్యక్రమం

**– జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం**



**జన్నారం, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) :** నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమని జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం అన్నారు. జన్నారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో సోమవారం రోజున అమ్మకు అక్షరమాల కార్యక్రమం ను విజయవంతంగా అమలు చేయుటకు మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన ఇద్దరు ఓ.బీ లు ఒక వి.వో.ఏ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించుట కోసం వాలంటీర్స్ ని గుర్తించి ఉల్లాస్ యాప్ నమోదు చేయడం జరుగుతుందని, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం అని అన్నారు. రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన సిఆర్పిలచే శిక్షణ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామస్థాయిలో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి మన జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో షరీఫ్, ఐకెపి ఎపిఎం లలిత కుమారి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వరలక్ష్మి, సీఆర్పీలు రజిత, స్వప్న, డిఆర్పి సుమన్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి "జిజ్ఞాస" పోటీలో ద్వితీయ బహుమతి పొందిన మంచిర్యాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల



**మంచిర్యాల, 3, నవంబర్ (ప్రజాజ్యోతి) :** రాష్ట్రస్థాయి "జిజ్ఞాస" పోటీలో మంచిర్యాల,ప్రభుత్వ డిగ్రీ కళాశాల ద్వితీయ బహుమతి పొందింది . 2024–25 సంవత్సరానికి గాను ఉన్నత విద్యాశాఖ రాష్ట్రస్థాయిలో అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు నిర్వహించిన జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల విద్యార్థులు "డిజి–టెల్" అను అంశంపై కంప్యూటర్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించడం జరిగింది. ఈ స్టడీ ప్రాజెక్ట్ కు పర్యవేక్షకులుగా విభాగాధిపతి మహమ్మద్ గులాం రసూల్, పరిశోధక విద్యార్థులు సాహితీ, హర్షవర్ధని, సంధ్య, శ్రీనాథ్, రాజశేఖర్ లు పరిశోధన పూర్తి చేసి ఉత్తమ పరిశోధనగా ఎంపికై ద్వితీయ బహుమతిని, నగదును పారితోషకాన్ని పొందడం జరిగింది . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా విద్యార్థినీ విద్యార్థులను, పర్యవేక్షకులను సాధించిన విజయానికి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నరేందర్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ శ్రీధర హరీష్ కుమార్, డాక్టర్ టి గంగయ్య, డాక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డాక్టర్ ఎం కుమారస్వామి, డాక్టర్ కే రాజయ్య, మహేష్ కుమార్, కరుణాకర్, కనకలక్ష్మి, మధుసూదన్, రాజు, త్రివేణి, అరుణ, నవీన్,, పరాయాస్మిన్, మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జీవన్ ప్రమాణ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు



**మంచిర్యాల, 3, నవంబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు తమకు ప్రతి నెల పెన్షన్ వచ్చేల ప్రతి నవంబర్ లో సమర్పించే జీవన్ ప్రమాణ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు జీవెన్ పరమాన్ యాప్ ద్వారా పంపిస్తున్నారు .మేడ్చల్–జిల్లా పోచారం మున్సిపాలిటీలో ని సుప్రభాత్ టౌన్ షిప్ కమ్యూనిటీ హాల్ లో సోమవారం సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, సీపీఆర్ ఎం ఎస్ మెడికల్ కార్డు రెన్యూవల్ కొరకు జీవన్ ప్రమాణ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే అవసరం గుర్తించి రిటైర్డ్ ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామి "ఫేస్ అతెంటికేషన్"ద్వారా లైఫ్ సర్టిఫికెట్లను కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, సింగరేణి కంపెనీకి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, సింగరేణి బొగ్గు గనులకు దూరంగా హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా లో ఉన్న సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సౌలభ్యం కై లైఫ్ సర్టిఫికెట్ సమర్పించే కార్యక్రమంలో నిర్వహుస్తున్నామని, ఇంటర్ నెట్ సెంటర్లలో రద్దీ ఉండటం ,జీవన్ ప్రమాణ వెబ్ సైట్ లో పొరబాటున సంస్థ పేరు నిర్ణయించడం వలన పెన్షన్ ఆగి పోయే ప్రమాదం గుర్తించి ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య,సుద్దాల లక్ష్మీ నారాయణ, రాజ నర్సు, ఏ.ప్రభాకర్, సత్యనారాయణ, టి.రాజ్ కుమార్, చుక్కల నర్సయ్య, కొట్టే మల్లయ్య , దాదాపు 60 మంది సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు, వారి జీవిత భాగస్వామి లు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వినతిపత్రం అందజేత



**జన్నారం, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర బీసీ రిజర్వేషన్ల సాధన సమితి ఆదేశాల మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ మండల బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున తహసిల్దార్ రాజా మనోహర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, ఉద్యోగాల్లో మరియు స్థానిక సంస్థలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయ లబ్ధిని పక్కనపెట్టి మెజార్టీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీసీ ప్రజల మనోభావాలను గౌరవించి వెంటనే బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కొరకై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై త్వరలోనే జిల్లా కలెక్టర్లకు కూడా వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఇంటలెక్చువల్ ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరాముల కొండయ్య, జిల్లా కోఆర్డినేటర్ కోడూరు చంద్రయ్య,మండల కోఆర్డినేటర్ గూడ అశోక్ , మండల జేఏసీ నాయకులు కడార్ల నరసయ్య, రవి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

# అవయవ దానాలకు ప్రజలు ముందుకు రావాలి

**– సదాశయ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు**



**మంచిర్యాల, 3, నవంబర్ (ప్రజాజ్యోతి) :** అవయవ శరీర దానాలకు ప్రజలు ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ నిర్వాహకులు పిలుపునిచ్చారు. మంచిర్యాలలోని జన్మభూమి నగర్‌లో సోమవారం నేత్రదాత మోతె రాజమల్లు సంస్మరణ సభలో వక్తలు పాల్గొని మాట్లడారు. సదాశయ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా సింగరేణి ప్రాంతాలలో ప్రజలకు అవయవ దానాలపై అవగాహన కల్పిస్తున్నామని, 2008లో సంస్థను స్థాపించిన నాటి నుంచి సుమారు 1500 నేత్రదానాలు, 150 దేహదానాలకు ప్రజలు ముందుకు వచ్చారని తెలిపారు. మరణానంతర అవయవ దానం అత్యంత పుణ్య కార్యమని, మట్టిలో కలిసిపోనున్న శరీర భాగాలతో అంధులకు చూపు కల్పించడం ఎంతో పుణ్య కార్యమని వారు తెలిపారు. ప్రజలలో నాటుకున్న కొన్ని తప్పుడు అభిప్రాయాల కారణంగా ప్రజలు మరణానంతర దానాలకు ముందుకు రావడం లేదని, ప్రజల్లో ఇంకా చైతన్యం రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా తమ తండ్రి మరణానంతర నేత్రదానానికి అంగీకరించిన మోతె రాజమల్లు కుటుంబ సభ్యులకు వారు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ నిర్వాహకులు సమ్మయ్య, అనంత రాములు, కైలాసం, కాలనీవాసులు రంగు రాజేశం, కర్రె లచ్చన్న, విజయ్ కుమార్ మోతె రమేష్, వీరస్వామి, రామ స్వామి, లింగమూర్తి, సాంబయ్య నేత్రదాత కుటుంబ సభ్యులు మోతె రామదాసు మోతె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ అవగాహనా శిబిరానికి స్పందనగా హాజరైన వారిలో శ్రీమతి ఐ విమల, సామల సక్కుబాయి, కటకం లక్ష్మి నేత్ర శరీర దానాలకు ముందుకొచ్చి అంగీకార పత్రాలను అందజేశారు.

# సోయాబీన్ కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతోంది

**– కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో సోయాబీన్ కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ, రైతులకు టోకెన్లు జారీ చేయడం ఉదయం 6 గంటల నుంచే ప్రారంభమైందని, అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అంతరాయం లేకుండా కార్యక్రమం కొనసాగుతున్నదని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో ఏఎంసీ ముధోల్, బోరేగావ్ (ముధోల్ మండలం), బాసర ఈ మూడు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 1,400 మందికి పైగా రైతులకు టోకెన్లు జారీ చేసినట్లు తెలిపారు. మార్కెటింగ్, వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో కొనుగోలు ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, క్రమబద్ధంగా టోకెన్లు పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. రైతుల సౌకర్యార్థం, కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వసతులు, విశ్రాంతి ఏర్పాట్లు కూడా కల్పించామని తెలిపారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో సోయాబీన్ కొనుగోలు నిరంతరంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

# సంకలమద్దిలో ఘనంగా బొడ్రాయి ఉత్సవాలు

– ఉత్సవాలలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే





**అడ్డాకుల. నవంబర్ 03 ( ప్రజా జ్యోతి )** మూసాపేట మండలంలోనిహొసంకలమద్ది గ్రామంలో సోమవారం బొడ్రాయి ప్రతిష్టాపనహొ ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగాహొ నూతన పోచమ్మ, కట్ట మైసమ్మ దేవాలయాలను ప్రారంభించి విగ్రహాలను నెలకొల్పి పూజలు చేశారు. నూతన దేవాలయాల ప్రారంభోత్సవంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొని అమ్మవారి విగ్రహాలకు పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన పెళ్లయిన ఆడపడుచులు, అల్లుళ్ళు, కొడుకులు, కోడళ్లు, తల్లిదండ్రులు, బొడ్రాయిహొ ఉత్సవాలలో పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అడ్డాకుల. నవంబర్ 03 ( ప్రజా జ్యోతి )** అడ్డాకుల, మూసాపేట, భూత్పూర్ మండలాలలోని వివిధ గ్రామాలలో సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. భూత్పూర్ మండలంలోని పోతులమడుగు, తాటికొండ, మూసాపేట మండలంలోని జానంపేట, కొమిరెడ్డిపల్లి, అడ్డాకుల మండలంలోనిహొరాచాల, శాఖపూర్, గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను సివిల్ సప్లై అధికారులతోహొకలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, శేఖర్, ఎంపీడీవో, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండా జగదీశ్వర్, రామన్ గౌడ్, బాల నరసింహులు, శ్రీహరి, శెట్టి శేఖర్, విజయ్ మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, షఫీ అహ్మద్,హొనాగార్జున రెడ్డి,హొకొటాల వేగనాథ్, కారెడ్డి దేవేందర్ రెడ్డి,హొ తిరుపతయ్య యాదవ్, శకుంతలమ్మ, రాము రెడ్డి, రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 132 ఫిర్యాదులు















**గద్వాల నవంబర్ 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 132 ఫిర్యాదులు అందాయి. ఇందులో ఎక్కువగా ఇందిరమ్మ గృహాల మంజూరు కొరకు 60 దరఖాస్తులను అర్జీదారులు అందజేశారు. అలాగే జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు కూడా వివిధ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 7న దివ్యాంగుల ప్రజావాణి

**మహబూబ్ నగర్ నవంబర్ 03 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఈనెల 7వ తేదీన దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలోని దివ్యాంగులు, వయోవృద్దులు వెసుల బాటు కోసం ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే ప్రత్యేక ప్రజావాణిని శుక్రవారం స్థానిక అర్బన్ తహశీల్దార్ కార్యాలయములో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మధ్యాహ్నము 3.00 గంటల నుండి 5.00 గంటల వరకు నిర్వహిస్తారు, జిల్లాలోని దివ్యాంగులు వయోవృద్ధులు ఈ అవకాశాన్ని వి నియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# అభివృద్ధికి నోచుకోని మహమ్మద్ హుస్సేన్‌పల్లి



**అడ్డాకుల. నవంబర్ 03 (ప్రజా జ్యోతి )** మూసాపేట మండలంలోని మహమ్మద్ హుస్సేన్ పల్లి ( మాందోస్ పల్లి ) గ్రామం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. నిజాలాపూర్ గ్రామం నుండి మహమ్మద్ హుస్సేన్ పల్లికి వెళ్లే రహదారి పూర్తిగా గుంతల మయమైపోయింది. ఎటు చూసినా నీరు, బురద మయంగా మారింది. గ్రామంలో అయితే డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. రోడ్లపై ఎటు చూసినాహొమురికి నీరు ప్రవహిస్తుంది. ఇంత అధ్వానంగా, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఈ గ్రామం గురించి అధికారులు, రాజకీయ నాయకులు పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. సర్పంచుల పదవీకాలం పూర్తయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం, కేంద్ర ప్రభుత్వం నుండిహొవచ్చే నిధులు ఆగిపోవడంతోహొ గ్రామాలలో అభివృద్ధి పనులు అద్వానంగా మారాయి. మండలాల పునర్విభజనకు ముందు ఈ గ్రామం వనపర్తి జిల్లా ఖిల్లా ఘనాపూర్‌హొ మండలంలో ఉండేది. పునర్విభజన తర్వాత మూసాపేట మండలంలో చేరింది. గత ప్రభుత్వంలో అక్కడ పనిచేసిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఈ గ్రామాన్ని పట్టించుకోలేదు. ప్రస్తుతం ఈ గ్రామం దేవరకద్ర నియోజకవర్గంలోహొఉంది. ప్రస్తుతం ఉన్న పాలకులు సైతం గ్రామాన్ని పట్టించుకోవడం లేదు. నిజాలాపూర్, ఖిల్లా ఘనపూర్ గ్రామాల మధ్యలోహొఈ గ్రామం ఉంది. అయితే ఈ గ్రామానికి వెళ్లాలంటేహొ బురదతోహొ కూడిన మట్టి రోడ్డుపై వెళ్లవలసిందే. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి నిజాలాపూర్, గ్రామం నుండి ఈ గ్రామానికి బి.టీ రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి – భీమా ఉంటే ధీమా గా జీవించవచ్చు





**మహబూబ్ నగర్ నవంబర్ 03 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే స్వయంగా వ్యాపారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వీధి వ్యాపారులకు తైబజార్ రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ప్రజలను కోరారు. చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని, అందుకే మీ పిల్లలు ఎంతవరకు చదువుతామంటే అంత వరకు చదివించాలని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఆరోగ్య భీమా ఉన్న ప్రతి ఒక్కరు ధైర్యంగా జీవించగలరని, అందరూ ఆరోగ్య భీమా పొందాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని గత ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపిస్తూ, "ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి పేదవారికి సొంతింటి కల నెరవేరుస్తామని ఆయన స్పష్టం చేశారు" ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని దీవించాలని, మాకు మీరంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఇంచార్జి గోనెల శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న, ఉమర్ , మునీర్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం సభ్యులు ఎం చందు, ఎన్ వెంకటేష్, ఆంజనేయులు , అన్నపూర్ణ, జగదీష్, సి.కృష్ణ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు .

# అక్షయపాత్ర సేవలు మరువలేనివి: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

– అక్షయపాత్ర ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆకలి తీర్చేందుకు పనిచేస్తుంది






**మహబూబ్ నగర్ నవంబర్ 03 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** అక్షయపాత్ర సేవలు మరువలేనివి అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ భారతదేశంలో సేవలందిస్తున్న ప్రముఖ లాభాపేక్షలేని సంస్థ ఇది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులుళఆకలి వల్ల చదువుకు దూరం కాకుండా పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించటం ఈ అక్షయపాత్ర ఈ సంస్థ ముఖ్య లక్ష్యం. మహబూబ్‌నగర్ నియోజకవర్గం హన్వాడ మండలంలోని వేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ "పిల్లల భవిష్యత్తు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరం అని, ఆకలితో ఏ ఒక్క విద్యార్థి చదువు ఆగకుండా అక్షయపాత్ర ఫౌండేషన్ చేస్తున్న సేవ అభినందనీయం అని ఆయన చెప్పారు. ఒక మంచి కార్యక్రమానికి మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని ఎంచుకోవడం సంతోషంగా ఉందన్నారు . అందుకు నిర్వాహకులకు మనస్పూర్తిగా శుభాభినందనలు తెలియజేస్తున్నాను" అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పారిశ్రామిక గోనెల శ్రీనివాసులు , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మైత్రి యాదయ్య, మహిళా అధ్యక్షురాలు నవనీత, కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్నయ్య , రఘు దాసరి, ఎంఇఓ గోపాల్ నాయక్ మరియు అక్షయపాత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి

– టీఎస్ యుటిఎఫ్ గండీడ్ మండల శాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి డిమాండ్




**గండేడ్ నవంబర్ 03(ప్రజా జ్యోతి)** మహబూబ్నగర్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం నుండి వెలుబడుతున్న అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని బీఈడీ కళాశాలకు డైట్ కళాశాలకు మరియు మెడికల్ గ్రౌండ్స్ పేరుతో జిల్లా వ్యాప్తంగా అక్రమ డిప్యూటేషన్ లో బదిలీలకు పాల్పడం సరైన చర్య కాదని గతంలో బీఈడీ మరియు డైట్ కళాశాలలకు కొంతమంది టీచర్లకు డిప్యూటేషన్లు ఇచ్చారు మౌఖిక ఆదేశాలతో మరికొంతమంది డిప్యూటేషన్లలో పనిచేస్తున్నారు వర్క్ అడ్జస్ట్మెంట్ లో కూడా విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా కాకుండా ఉపాధ్యాయుల స్వార్థం కోసం వారికి అనుకూలమైన స్థలాలకు వర్క్ అడ్జస్ట్మెంట్ చేశారు. మానవత హృదయంతో తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న టీచర్లకు మేలు చేయాల్సింది పోయి ఆ ముసుగులో అక్రమార్కులకు డిప్యూటేషన్ బదిలీలను ఇస్తున్నారని అటువంటి వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో అక్రమ చర్యలపై ఆందోళన చేపడుతామని టి ఎస్ యుటిఎఫ్ గండీడ్ మండల శాఖ అధ్యక్షులు గంట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య సీనియర్ నాయకులు రవిబాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# పెద్ద మారూర్ గ్రామంలో విద్యుత్ అంతరాయం

– అధికారులు వెంటనే స్పందించారు





**చిన్నంబావి, నవంబర్ 3:(6 న్యూస్)** చిన్నంబావి మండలం పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో నిన్న అర్ధరాత్రి ఆకస్మికంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ అంతరాయం గురించి సమాచారం అందుకున్న ఎలక్ట్రిసిటీ శాఖ లైన్మెన్ ఈశ్వరయ్య, సిబ్బంది నరేష్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామ మల్టీపర్పస్ వర్కర్స్ సిబ్బంది ఎల్లయ్య, రామకృష్ణ, శ్రీనివాసులు కూడా సహాయానికి ముందుకువచ్చారు. పరిశీలనలో ఎస్సీ కాలనీలోని ట్రాన్స్ఫార్మర్ కాలిపోయినట్లు గుర్తించారు. అధికారులు తక్షణమే తొలగించి కొత్త ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. వేగంగా స్పందించిన విద్యుత్ శాఖ, పంచాయతీ సిబ్బందికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే శాఖకు సమాచారం అందించాలని అధికారులు ప్రజలకు సూచించారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**చిన్నంబావి నవంబర్ 03:(ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఏవి స్వాతి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల సహాయంతో ప్రతి సంవత్సరం ఆరు నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుంది.దీనిలో భాగంగా ఈ సంవత్సరం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును మండలంలోని అన్ని గ్రామాలలో పశు వైద్య బృందాలు ప్రతి గ్రామాన్ని సందర్శించి మూడు నెలల వయస్సు దాటిన గేదె జాతి మరియు గోజాతి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు ఇస్తున్నామన్నారు.గాలికుంటు వ్యాధి ఒక అంటూ వ్యాధి అని ఇది పేకర్నో వైరస్ వలన సోకుతుంది అన్నారు.మన రాష్ట్రంలో ఎక్కువగా ఓ,ఏ,ఏఎస్ఐఏ-1 అనే స్ట్రెయిన్స్ వలన సంభవిస్తుంది.ఈ వ్యాధి సోకడం వలన మరణాల శాతం ఎక్కువ ఉంటుందన్నారు. పశువుల్లో ఉత్పాదకశక్తి, పునరుత్పత్తిశక్తి సామర్థ్యం కుంటుపడుతుంది. ఈ వ్యాధి తీవ్రత దేశవాళి పశువుల్లో కంటే సంకరజాతి పశువుల్లో ఎక్కువగా ఉంటుంది.మార్చి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో ఎక్కువగా ఈ వ్యాధి వస్తుంది అన్నారు. ఈ వ్యాధి సంభవిస్తే పాడిరైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం జరుగుతుందన్నారు. కాబట్టి పాడి రైతులు ఈ వ్యాధి సోకినట్లయితే గుర్తించవలసిన లక్షణాలు శరీర ఉష్ణోగ్రత 104శీ నుండి 106శీఫారన్ హిట్స్ పెరిగి పశువులు నీరసించిపోతాయి.అలాగే నోరు మరియు గిట్టల మధ్యన బొబ్బలు ఏర్పడి అవి 24 గంటల్లో చితికిపోయి పొక్కులు మరియు పుండ్లు లాగా మారి నొప్పివలన పశువులు మేత,నీరు తీసుకోక నీరసంతో చనిపోతాయి.నోటి నుంచి చొంగ కారుతుంది.పాలు దిగబడి గణనీయంగా తగ్గిపోతుంది.గిట్టలో పుండ్ల వలన ఎద్దులు వ్యవసాయ పనులు చేయలేవు.వ్యాధి సోకిన ఆవులు,గేదెల పాలు తాగిన దూడలు కూడా మరణించే అవకాశం ఉంటాయి కాబట్టి వీటికి నివారణ చర్యలు పశువుల పాకలను శుభ్రంగా ఉంచాలి. అలాగే వ్యాధి సోకినా పశువులను వేరు చేసి పుండ్లను పొటాషియం పరమాంగనేట్ ద్రావణంలో కడిగి నోటి పుండ్లకు బోరో గ్లిజరిన్ పూయాలి.వెంటనే సమీప హర్ష వైద్యుని సంప్రదించి చికిత్స అందించాలని పాడి రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఏవి స్వాతి తో పాటుగా గంగరాజు లైవ్ స్టాక్ అసిస్టెంట్, ఎండి.ఖుద్రాతుల్లాకాన్, వెంకటస్వామి,రాజు ఆఫీస్ సబార్డినేట్స్, మద్దిలేటి, రాజు గోపాలమిత్రలు, సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి నాయకులు మండల తాసిల్దార్ ప్రసాద్ రావుకు వినతి పత్రం అందజేత

**ఎల్కతుర్తి నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :** బీసీలకు విద్య ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ పార్లమెంట్లో చట్టం చేయాలని చేసిన చట్టానికి రాజ్యాంగ రక్షణ కొరకై తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను సంయుక్తంగా డిమాండ్ చేస్తూ ఎల్కతుర్తి మండల తాసిల్దార్ ప్రసాద్ రావు కు సాధన సమితి నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచుతూ తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి అమలు చేయించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తనపై వేసుకుని ఆ దిశగా కార్యాచరణ తీసుకోవాలన్నారు. బీసీలలో అత్యంత వెనుకబడిన

జిల్లా నాయకులు బొంకూరి రాజు



వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా ఉప వర్గీకరణ చేయాలి రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం 20,000 కోట్లు ఖర్చు చేస్తానని ప్రకటించినప్పటికీ మొదటి సంవత్సరంలో కేవలం 9,200 కోట్లు మాత్రమే కేటాయించి 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు ఈ సంవత్సరం కూడా ఖర్చులు ఇదే విధంగా ఉన్నాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం బీసీల విద్యా ఉపాధి హార్దిక అభివృద్ధి కోసం మొత్తం రెండు సంవత్సరాల గాను 40 వేల కోట్లు తక్షణమే కేటాయించి ఖర్చు చేయాలని కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీసీలకు జనాభా దామాషా ప్రకారం నామినేటెడ్ పోస్టులు బోర్డు చైర్మన్ పదవులు సలహా మండల్లలో ప్రాతినిధ్యం ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల గణన ప్రకారం చిత్తశుద్ధితో సామాజిక న్యాయం సమాన అవకాశాలు అందేలా చూడాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.

# వరద బాధితులను ఆదుకుంటాం

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్







**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 03,(ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఐఏఎస్ వరద ప్రభావిత ప్రాంతాల బాధితుల సహాయార్థం టీఎన్జీవో, టీజీవో, ట్రేస్స,జిల్లా అధికారుల వెల్ఫేర్ సంఘం, పంచాయతీ రాజ్, భగీరథ మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఐటిఐ తదితర సంఘాల సహకారంతో 500 నిత్యవసర సరుకుల కిట్స్ మరియు బెడ్ షీట్స్ పంపిణీ చేయుట కొరకు ఏర్పాటుచేసిన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారికి కావలసిన నిత్యవసర సరుకులు మరియు బెడ్ షీట్స్ అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లాలోని ఉద్యోగులు సామాజిక బాధ్యతగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు ముందుకు వచ్చేలా చేసిన టీఎన్జీవో, టీజీవో, ట్రేస్సా, పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, తదితర సంఘాల నేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ గారు టీఎన్జీవో మరియు టీజీవో నేతలను పిలిచి మన వంతుగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు సహాయం అందించాలని కోరడంతో వెంటనే ఉద్యోగులు మనస్ఫూర్తిగా ముందుకు వచ్చారని పేర్కొన్నారు. సందర్భంగా కలెక్టర్ గారు ఇంత చక్కటి కార్యక్రమంలో ఉద్యోగులను భాగస్వామ్యం చేయడం హర్షనీయమని వారికి ఉద్యోగ సంఘాల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, టీజీవో అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస కుమార్, సహకార శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్రావు, డిఆర్డిఓ పిడి మేన శ్రీనివాస్, ట్రేస్సా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, కాజీపేట ఎమ్మార్వో బావుసింగ్, ఆసనాల శ్రీనివాస్ ,జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు డాక్టర్ ప్రవీణ్, బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, పనికిల రాజేష్, పోలురాజు, దాస్య నాయక్, రాజ్యలక్ష్మి, ఎంపిడిఓల సంఘం కూతురు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ ల సంఘం రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి యాజమాన్యం తీరుపై టీబీజీకేఎస్ తీవ్ర ఖండన

– వెంటనే సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలి – టీ.బీ.జీ.కే.ఎస్ నాయకులు బడితల సమ్మయ్య, రత్నం అవినాష్ రెడ్డి

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, నవంబర్ 3 :** సింగరేణి యాజమాన్యం తాజాగా కొంతమంది మస్టర్లు నెలలో 20 కంటే తక్కువగా విధులు చేసిన వారిని కుటుంబ సభ్యులతో కలిసి కౌన్సిలింగ్ కోసం గనుల వద్దకు రావాలని పేర్లతో కూడిన నోటీసు బోర్డులు వేయడం పట్ల కార్మికుల్లో తీవ్ర ఆగ్రహం నెలకొంది.

ఈ చర్యను టీబీజీకేఎస్ భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, సెంట్రల్ జాయింట్ సెక్రటరీ రత్నం అవినాష్ తీవ్రంగా ఖండించారు. వారు మాట్లాడుతూ

కార్మికుల పేర్లు బోర్డుపై వేయడం, కుటుంబ సభ్యులను పిలవడం చాలా అవమానకరమని, ఇది కార్మికుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని తెలిపారు. ఇది ముమ్మాటికి గుర్తింపు సంఘం వైఫల్యమేనని, గుర్తింపు సంఘానికి తెలియకుండా ఇటువంటి సర్క్యులర్ రావడం ప్రశ్నార్థకమని పేర్కొన్నారు. అదేవిధంగా, అండర్గ్రౌండ్ కార్మికులు నెలలో 16 మాస్టర్లు చేయకపోతే, సర్ఫేస్ కార్మికులు 20 మాస్టర్లు చేయకపోతే వారి పేర్లను నోటీసు బోర్డు ల్లో ఉంచినట్లు తెలిసింది. అంతేకాదు, కొంతమంది 19 మాస్టర్లు చేసి



ఒక లీవ్ పెట్టుకున్నప్పటికీ, వారి పేర్లను కూడా బోర్డుపై ఉంచడం కార్మికుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని టీబీజీకేఎస్ నాయకులు తెలిపారు. ఇలాంటి నిర్ణయాలు కార్మికులను అవమానపరచే విధంగా ఉన్నాయని, ఒకవేళ ఎవరి కైనా ఆరోగ్య సమస్యలు లేదా కుటుంబ అవసరాల కారణంగా విధులు మిస్ అయినా, వారిని ఇలా ప్రజా అవమానానికి గురిచేయడం మానవతా విలువలకు విరుద్ధమని అన్నారు. కార్మికుల మనోభావాలు దెబ్బతినకుండా తక్షణమే ఆ నోటీసులను వెనక్కి తీసుకోవాలని, ఆ సర్క్యులర్ను తక్షణమే రద్దు చేయాలని టీబీజీకేఎస్ డిమాండ్ చేసింది. యాజమాన్యం కార్మికుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ, ఉద్యోగ భద్రత, పని పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే ఈ నిర్ణయంపై కార్మికులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, గుర్తింపు సంఘం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్తింపు సంఘం మౌనం పాటించడం బాధాకరమని, ఇది యాజమాన్యానికి మద్దతుగా వ్యవహరించినట్లే అని విమర్శించారు. టీబీజీకేఎస్ ఈ అంశంపై పోరాటానికి సిద్ధంగా ఉందని, కార్మికుల గౌరవం కాపాడడమే తమ ప్రధాన ధ్యేయమని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మధు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా రిజర్వేషన్ నుంచి తొలగించాలి

– దశలవారీగా ఐటీడీఏల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం – ప్రభుత్వ స్పందించకుంటే ఎమ్మెల్యేల ఇల్లు ముట్టడి వార్పు కార్యక్రమాలు నిర్వహిస్తాం.

– శీతాకాలం సమావేశంలో అసెంబ్లీ తీర్మానం చేయాలి – ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ – చైర్మన్ పూణెం శ్రీనివాస్ – వైస్ చైర్మన్ వట్టం ఉపేందర్







**ఏటూర్ నాగారం ప్రజాజ్యోతి నవంబర్ 03 :** లంబాడీలను ఎస్టీ జాబితా రిజర్వేషన్ నుండి తొలగించాలని ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పూణెం శ్రీనివాస్. వైస్ చైర్మన్ వట్టం ఉపేందర్ లు డిమాండ్ చేశారు. అదనపు ఏజెంట్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ. ప్రాజెక్ట్ అధికారి, ఐటిడిఏ .ఏటూర్ నాగార%ళి% ఆదివాసి సంఘాల రాష్ట్ర ఐక్య కార్యాచరణ కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన అవినీతి పత్రం ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా కి అందజేశారు. ముందుగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342(1)(2) ప్రకారం లంబాడ, బంజారాలను షెడ్యూల్ క్యాస్ట్. షెడ్యూల్ ట్రైబ్స్ జాబితాలో గుర్తించనటువంటి వారికి షెడ్యూల్ ట్రైబ్స్ రిజర్వేషన్ నిలుపుదల చేయాలి నీ డిమాండ్ చేస్తూ సోమ వారం ఏటూర్ నాగారం కొమరం భీం జైంక్షన్ నుండి ఐటిడిఏ కార్యాలయం వరకు ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలు ప్రకారం డోలి వాయిద్యాలతో దింస నృత్యం చేస్తూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పూణెం శ్రీనివాస్. వైస్ చైర్మన్ వట్టం ఉపేందర్లు మాట్లాడుతూ. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 342(1) %ఇ% (2) ప్రకారం షెడ్యూల్డ్ తెగల జాబితాను ప్రకటించడం, సవరణ చేయడం వంటి నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వ సిఫార్సులు, ట్రైబల్ అడ్వైజరీ కమిటీ అభిప్రాయం, పార్లమెంట్ చర్చలు రాష్ట్ర అసెంబ్లీ తీర్మానాల ఆధారంగా మాత్రమే జరగవలసి ఉంది. అన్నారు కానీ 1976 సంవత్సరంలో ఆర్టికల్ 342 సబ్ క్లాస్(2)కు విరుద్ధంగా ట్రైబల్ అడ్వైజరీ కమిటీ తీర్మానం లేకుండా ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా, పబ్లిక్ హియరింగ్ లేకుండా, అసెంబ్లీ తీర్మానాలు లేకుండా, లోక్ సభ తీర్మానం లేకుండా వాటి ప్రొసీడింగ్స్ పాటించకుండా, రాజ్యసభ ఆమోదం లేకుండా లంబాడా, బంజారాలను అమైన్మెంట్ యాక్ట్ 108/1976 సంవత్సరంలో ద్వారా గెజిట్ విడుదల చేయడం వలన ఆదివాసీలకు దక్కవలసిన రిజర్వేషన్ ఫలాలు లంబాడ, బంజారాలకు ప్రభుత్వం కల్పిస్తుంది.

అయితే అమైన్మెంట్ యాక్ట్ 108/1976 ప్రకారం %ఐఊ% అసెంబ్లీ పార్లమెంటు స్థానాల పునర్వ్యవస్థీకరణ పెంచే క్రమంలో ఈ యొక్క యాక్ట్ ను ఇవ్వడమైనది. 1976 సంవత్సరం లోక్ సభలో జరిగిన చర్చలో అప్పటి హోం మినిస్టర్ శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఏరియా రిస్ట్రిక్షన్ ఎత్తివేయడమంటే, ఇప్పటికే ఎస్సీ/ఎస్టీగా గుర్తించ బడిన వర్గం రాష్ట్రంలోని ఇతర ప్రాంతానికి వెళ్ళినపుడు ఆ హోదా కొనసాగుతుంది. కానీ కొత్త ప్రాంతంలో మూలంగా ఆ హోదా లేని వర్గం అక్కడికి వెళ్ళినంత మాత్రాన ఆ హోదా పొందారు. ఏరియా రిస్ట్రిక్షన్ అంటే లోకూర్ కమిటీ రిపోర్టు ప్రకారం ఈ రాష్ట్రం ఒక ప్రాతంలో ఎస్టీగా ఉన్న వ్యక్తి ఇదే రాష్ట్రంలో మరో ప్రాంతానికి వెళ్ళినప్పుడు వారుని ఎస్టీలుగా పరిగణిస్తారు. కానీ ఆ ప్రాంతంలో ఉన్న అదే కులానికి చెందిన (స్థానికులను) వారిని ఎస్టీలుగా పరిగణించడం కుదరదని వారు లోక్ సభలో చెప్పడం అయినది. కావున తమరు దయచేసి తెలంగాణ ప్రాంతంలో లంబాడ, బంజారలకు షెడ్యూల్ ట్రైబ్స్ రిజర్వేషన్ నిలుపుదల చేసే విధంగా ప్రభుత్వానికి నివేదికలు సమర్పించగలరని ఆదివాసి సంఘాల రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ తెలంగాణ కోరడం జరిగింది భవిష్యత్ కార్యాచరణలో ఐటిడిఏ కార్యాలయం, ఉట్నూర్ 24 నవంబర్ 2025న ముట్టడి.15 డిసెంబర్ 2025న ఐటీడీఏ కార్యాలయం, మన్ననూరు ముట్టడి. 29 డిసెంబర్ 2025న ఐటిడిఏ కార్యాలయం,భద్రాచలం ముట్టడి. ప్రభుత్వాలు స్పందించని యెడల ఎమ్మెల్యేల ఇల్లు ముట్టడి మరియు వంట వార్పు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. శీతాకాలపు సమావేశాలలో టీఏసి లేక అసెంబ్లీ తీర్మానాలు చేయాలి. భూపాలపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలలో సన్నాక సమావేశాలు నిర్వహించడం జరుగు తుంది. అన్నారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఏటూర్ నాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ ఆధ్వర్యంలో పోలీసులు అడుగడుగునా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ప్రజా సంఘాల జేఏసీ నాయకులు.పూనెం శ్రీనివాస్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వట్టం ఉపేందర్ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు & ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్.ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ.వైస్ చైర్మన్స్.ఉకే రవి.పాయం సత్యనారాయణ .వాసం రామకృష్ణ దొర కురుసనరసింహమూర్తి. సోయం.కామరాజు.కోచ్–చైర్మన్స్.పూనెం రామచంద్రు. ముర్రం వీరభద్రం . వాసం నాగరాజు.కల్తీ కుమారస్వామి .చింత సర్వేష్ .ఆర్గనైజింగ్ సెక్రెటరీస్ ఈసాల సురేష్ .మడి సాయిబాబు .చింత సమ్మయ్య .కుంజ రమాదేవి.కనీతి రాదా .అధికార ప్రతినిధి .సోయం కన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గృహప్రవేశం

– ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొన్నం అనూప్ గౌడ్





**ఎల్కతుర్తి నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇళ్లలో గృహప్రవేశం జరిగింది. గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొన్నం అనూప్ గౌడ్, రావడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సింగవేన మానస మాట్లాడుతూ, తనకు ఇందిరమ్మ ఇల్లు రావడం సంతోషంగా ఉందని తన సొంత ఇంటి కళ నెరవేరినందుకు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు, పొన్నం ప్రభాకర్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,కాంగ్రెస్ మండల పార్టీ నాయకులకు గ్రామ నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ, సూరారం గ్రామ శాఖ అధ్యక్షుడు బచ్చు శ్రీధర్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ,మండ.సుమన్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్ బచ్చు,బాపురావు,దాట్ల, ప్రవీణ్, మొలుగురి భాస్కర్,కుర్ర చంద్ర ప్రకాష్, పోలాటి తిరుమల్ రావు,భాష బోయిన సంతోష్, ఉట్కూరి ప్రణీత్ గౌడ్, పెంకచికల్ పేట్,గ్రామ శాఖ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్, జగన్నాథపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు, ముష్కే,శ్రీనివాస్,శేఖర్ గౌడ్, రఘురాం గౌడ్, రాం భూపాల్ రెడ్డి, చల్లూరి వేణు, ఇరువాల సాంబయ్య,పుల్లింటి, సంపత్,గడలా,అజయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి





**పరకాల, నవంబర్ 03, (ప్రజాజ్యోతి) :** సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని, మద్దతు ధరను పొందాలని అన్నారు. 8 నుండి 12 శాతం వరకు తేమ శాతం ఉండడం వలన రైతులు నష్టపోతున్నారని 20 శాతం తేమ ఉండే విధంగా కొనుగోలు చేయాలన్నారు. ప్రతి ఎకరాకి 7 క్వింటాళ్లు కొనుగోలు చేయాలనే నిబంధన కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి, 12 క్వింటాలు కొనుగోలు చేసేలా రైతుకు సహకరించాలన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందించేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, అధికారులు వెంటనే సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించేలా సహకరించాలని అధికారులను కోరారు. అంతకుముందు కనీస మద్దతు ధర పోస్టర్ ను ఆవిష్కరించారు.

# ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే నాయిని

- నవీన్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధిలో కీలక మలుపు
- బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండు తెలంగాణ అభివృద్ధి నిరోధకులు..





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 03,(ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్ బంజార నగర్, స్వరాజ్ నగర్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెట్టిందని తెలిపారు. నవీన్ గెలుపుతో ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊపు వస్తుందని ఆయన పేర్కొన్నారు.పదేళ్లలో జరగని అభివృద్ధిని కేవలం రెండేళ్లలో చేసి చూపుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోంది అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే శక్తులుగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రజల మద్దతుతో జూబ్లీహిల్స్ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.బినవంబర్ 11 తేదీన జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు ,మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు పరమేష్ నాయకులు సందీప్, కాలేబ్, జగ్జీవన్, సమీర్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

– తక్కళ్లపహాడ్ విద్యార్థికి ఎమ్మెల్యే సత్కారం



**దామెర, నవంబర్ 03 (ప్రజాజ్యోతి) :** కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. సోమవారం తక్కళ్లపహాడ్ మాజీ సర్పంచ్ బింగి రాజేందర్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ విద్యార్థికి ఎమ్మెల్యే సత్కారం చేశారు. దామెర మండలంలోని తక్కళ్లపహాడ్ గ్రామానికి చెందిన దాడి విక్రమ్ కష్ట పడి చదివి ఎంబిబిఎస్ సీటు సాధించాడు. ప్రభుత్వ విద్య సంస్థల్లో చదువుకొని ఎంబిబిఎస్ ప్రవేశ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి జనరల్ మెడిసిన్ సీటు సాధించిన విద్యార్థి విక్రమ్ తో పాటు తల్లిదండ్రులు కుమారస్వామి–అరుణ దంపతులను హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లి దండ్రుల నమ్మకాలను వమ్ము చేయకుండా కష్టపడి చదివే విద్యార్థుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బింగి రాజేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గొగ్గురా రాజకుమార్, దాడి మహేందర్, గ్రామస్థులు దాడి విజేందర్, మామిడిచట్టి శ్రీనివాస్, గొగ్గురా సతీష్, బొడ్డు రాజు, దాడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వైద్య శిబిరం

– క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం తెమడ సేకరణ



**వెంకటాపురం,నవంబర్ 03 (ప్రజాజ్యోతి) :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్ గోపాలరావు,జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్ ఆదేశాల మేరకు వెంకటాపురం మండలంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సోమవారం మండల కేంద్రంలోని సిహెచ్ సిలో క్షయ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా అనుమానిత క్షాయ నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగింది.రెండు వారాలకు మించి దగ్గు,సాయంత్రం పూట జ్వరం రావడం,ఆకలి మందగించడం,చాతిలో నొప్పి,బరువు తగ్గడం తెమ్మడలో రక్తం పడడం వంటి వారికి ఏసీఎఫ్ క్యాంపులో 59 మంది తెమడను సేకరిండం జరిగింది.

అనంతరం సబ్ సెంటర్ లోగల ఇప్పలగూడెం, వి ఆర్ కె పురం గ్రామాలలో మాత శిశు సంరక్షణ వైద్య అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో గర్భవతులు,బాలింతలు, రక్తపోటు, మధుమేహం ఉన్నవారిని పరీక్షించారు. మధుమేహం, రక్తపోటు రోగులకు నెలవారి మందులను అందజేశారు.పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ ఏకమ్మ,హెచ్ఈఓ కోటిరెడ్డి, స్టాఫ్ నర్స్ స్వప్న, ఏఎన్ఎం విమల,హెల్త్ అసిస్టెంట్ రాజేష్, ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**వెంకటాపురం, నవంబరు 03 (ప్రజాజ్యోతి) :** పద్మశ్రీ మందకృష్ణ ఆదేశాల మేరకు ఈ నెల 17న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వెంకటాపురం మండల అధ్యక్షులు యాసం రమేష్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ఆవరణలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సుప్రీంకోర్టు సిజెఐ గవాయి పై జరిగిన దాడికి నిరసనగా చలో ఢిల్లీ కార్యక్రమానికి మండలంలోని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ,యాసం మహేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి చెన్నం రమేష్ మాదిగ,ప్రధాన కార్యదర్శి చెన్నం గౌతం మాదిగ,ఎంఎస్పి మండల ఉపాధ్యక్షులు కొడారి సత్యం మాదిగ,నాయకులు వేల్పుల వెంకటేష్ మాదిగ,బలుసు పాటి చిరంజీవి మాదిగ,కుక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ స్పోర్ట్స్ మీట్ ను విజయవంతం చేయాలి: ప్రిన్సిపాల్ శోభారాణి

**తుంగతుర్తిలో ఈనెల 6, 7, 8 తేదీల్లో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్**

**తుంగతుర్తి, నవంబర్ 3,(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ఈ నెల 6 నుండి 8 వరకు జరగనున్నాయని పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి



తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పాఠశాలలో జోనల్ స్పోర్ట్స్ మీట్ పై సమావేశం నిర్వహించి మాట్లాడారు. జోన్-5 నుంచి 9 పాఠశాలలకు చెందిన 765 మంది విద్యార్థులు స్పోర్ట్స్ మీట్ లో పాల్గొంటున్నట్లు తెలిపారు. తుంగతుర్తి, జాజిరెడ్డిగూడెం, వలిగొండ, చౌటుప్పల్, నర్మెట్ట, జాఫర్ ఘడ్, పాలకుర్తి, ఆలేరు, అడ్డగూడూరు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. స్పోర్ట్స్ మీట్ సందర్భంగా ఏర్పాటు చేసిన కమిటీల సభ్యులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కేటాయించిన బాధ్యతలను పాటిస్తూ వచ్చిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ నెల 5 సాయంత్రం వరకు ఆయా పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేందుకు తుంగతుర్తి చేరుకుంటారని, విద్యార్థులకు తగిన సౌకర్యాలను కల్పించాలని సూచించారు. జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారని పీడీ, పీఈటీలు క్రీడల నిర్వహణలో నియమ, నిబంధనలు పాటిస్తూ ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా క్రీడలను నిర్వహించాలన్నారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టెన్నికాయిట్, రింగ్ బాల్, రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్ తదితర క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## చివ్వెంల మండలంలో ఐకెపి కేంద్రాలు ప్రారంభం

**చివ్వెంల నవంబర్ 03(ప్రజా జ్యోతి):** చివ్వెంల మండలం లోని మొగ్గయ్య గూడెం,చందుపట్ల,బీబీ గూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ప్రారంభించి మాట్లాడారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు





తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చేటప్పుడు ఆరబెట్టుకొని,తీసుకురావాలని సూచించారు.ధాన్యం వర్షాలకు తడవకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్,ఎంపీడీవో సంతోష్ కుమార్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్,ఏ పి ఎం వెంకటయ్య,కాంగ్రెస్ నాయకులు గాయం చంద్రశేఖర్ రెడ్డి ,సి సి చందు,ముద్ద వెంకన్న, హరికృష్ణ,గుద్దేటి వెంకన్న, కొండేటి ఉపేందర్,ఐ కే పి నిర్వాహకులు,వీబీకే లు,రైతులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ కళ్యాణం

**నాగార్జునసాగర్ నవంబర్ 3:(ప్రజా జ్యోతి)** కన్నుల పండుగగా లక్ష్మీ కళ్యాణం సత్యనారాయణ స్వామి దేవాలయంలో నిర్వహించారు,సోమవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ





హిల్ కాలనీలోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం లో అత్యంత వైభవంగా లక్ష్మీ కళ్యాణాన్ని నిర్వహించారు.కార్తీక మాసం సందర్భంగా ఆలయ అర్చకులు రామానుజా చార్యులు ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి దేవాలయంలో తులసి పూజ నిర్వహించి లక్ష్మీ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు వెంకటాచార్యులు,స్థానిక భక్తులు పాల్గొన్నారు.వీటితో పాటు కార్తీక సోమవారం సందర్భంగా శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కార్తీక మాసం కార్తీక పౌర్ణమి బుధవారం సందర్భంగా సత్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా ప్రధాన అర్చకులు రాధాకృష్ణమాచార్యులు తెలిపారు.ఈ కార్యక్రమానికి దాతలు సహకరించాలని,అన్నారు అధిక సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వం ఫీజు రియింబర్స్ మెంట్ స్కాలర్షిప్ లు బేషరతుగా విడుదల చేయాలి

**తరగతి గదులను బహిష్కరించిన జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల యాజమాన్యం**

**ప్రభుత్వం స్కాలర్షిప్ లు విడుదల చేసేదాకా కళాశాల ల నిరవధిక బంద్**

**తేల్చి చెప్పిన ప్రయివేట్ కళాశాల ల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ రెడ్డి**

**భువనగిరి, నవంబర్ 3(ప్రజాజ్యోతి):** గడచిన నాలుగు సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల,చేయని కారణాన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గల డిగ్రీ అండ్ పీజీ కళాశాలు సోమవారం 3వ తేదీ నుండి నిరవధిక బంద్ పాటిస్తు న్నాయి.ఈ సందర్భంగా టిపిడిఎంఏ,ఆధ్వర్యంలో జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల లో తరగతి గదులను బహిష్కరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎస్,మల్లేశం మాట్లాడుతూ,గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు ప్రభుత్వం విడుదల చేయకపోవడం,తో ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ల అసోసియేషన్ మేర కు ఎంజీ యూనివర్సిటీ పరిధిలోని భువనగిరిలో గల జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలను బహిష్కరించడం జరిగిందని అన్నారు. సకాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడం పై




కళాశాల అద్దెలు చెల్లించలేక ఉపాధ్యాయుల జీతాలు చెల్లించలేక,తమ కళాశాల పరిస్థితులు, ఆగమ్యగోచరంగా తయారయ్యాయని కళాశాల లో తెచ్చిన అప్పులు తీర్చడానికి మా కుటుంబ సభ్యుల బంగారాన్ని,సైతం కొదవ పెట్టడం జరిగిందని ఇంతటి దారుణ పరిస్థితి కాంగ్రెస్ పార్టీ కల్పించిందని ఆవేదన వ్యక్తం చేసారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కళాశాల యధావిధిగా బందుకున్న సాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అలాగే కళాశాల,విద్యార్థులు మాట్లాడుతూ తమను కళాశాలలోకి యాజమాన్యాలు రాణించడం లేదని మా విద్యార్థుల పరిస్థితి ప్రశ్న మారిందని,ఏం చేయాలో దిక్కు తోచని పరిస్థితులలో ఉన్నామని. దయచేసి కాంగ్రెస్ ప్రభుత్వం మా విద్యార్థుల భవిష్యత్తుని నాశనం చేయవద్దని వెంటనే ఫీజు నెంబర్స్ స్కాలర్షిప్ విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో రోడ్డుమీదికి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్ రెడ్డి అకాడమిక్ కో ఆర్డినేటర్ సిహెచ్,నవీన్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్పై ఎస్ఎఫ్ఐ ధర్నా

**మిర్యాలగూడ, నవంబర్ 03,( ప్రజాజ్యోతి ):** పెండింగ్ ఫీజ్ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారంమిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యం లో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. పట్టణంలో పలు కాలేజీల నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు ర్యాలీగా నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్మెంట్ విడుదల చేయాలనిరాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కాలేజీలు సమ్మెకు పోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో పేద, మధ్యతర గతి విద్యార్థులకు స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో ఉన్నత చదువులకు వెళ్లాల్సిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులు కళాశాలలో సర్టిఫికెట్ల కోసం వెళ్తే ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు,టీసీలు ఇస్తామంటూవిద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ విద్యార్థుల దగ్గర ముక్కు పిండి ఫీజులు వసూలుచేస్తున్నారన్నారు .రాష్ట్ర






ప్రభుత్వం ప్రవేట్ కళాశాలయజమాన్యాలతో చర్చలు జరిపి పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులకు అటంకం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రైవేట్ కళాశాల యజమాన్యాలతో జరిపిన చర్చల్లో భాగంగా ఇస్తానన్న 1,200 కోట్లు విడుదల చేయడానికి నానా రాద్ధాంతం చేస్తూ పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులను రోడ్డున పడేస్తున్నారన్నారు.పాలకులు,ప్రభుత్వాలు మారినా పేద మధ్యతరిత విద్యార్థుల బతుకులు బాగుపడటం లేదన్నారు.ఇచ్చే స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయడానికి ప్రభుత్వాలు విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ స్కాలర్షిప్ ల కోసం ఆందోళన చేసిన విద్యార్థులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ కోసం రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి తెలంగాణలో ఏర్పడిందన్నారు. విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వం పునాదులు కదులుతాయన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దు అన్నారు . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద మధ్యతరగతి విద్యార్థులు స్కాలర్షిప్ ప్రభుత్వాల భిక్ష కాదని విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లు,ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగావిద్యార్థులందరినీ కూడా గట్టి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్,జిల్లా కమిటీ సభ్యుడు మూడావత్ జగన్ నాయక్, ప్రసన్న సంపత్, న్యూ మన్, సూర్య, బన్నీ నాగేష్ బురాన్,సమీర్,కుమార్ దేవా,సంజయ్, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు నిర్లక్ష్యంతోనే రైతులకు నష్టం

**రేవంత్రెడ్డి పరిపాలనలో నిండా మునిగిన అన్నదాతలు**

**సర్కారు బాధ్యతతో ఆదుకోవాలి**

**మొలకెత్తిన ధాన్యాన్ని కొనాలి: బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య**

**నష్టపరిహారం చెల్లించాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత**

**తుంగతుర్తి, నవంబర్ 3(ప్రజాజ్యోతి):** మొంథా తుఫాను ప్రభావాన్ని అంచనా వేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందనీ, తద్వారా రైతులకు తీరని నష్టం వాటిల్లింది' అని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ధ్వజమెత్తారు. సోమవారం తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నిరసన వ్యక్తం చేసి పంట నష్టం చెల్లించాలని తహసిల్దార్ దయానంద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ... రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో మొంత తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో పోసిన



వరి ధాన్యం మొలకెత్తడంతో పాటు, తడిసిన ధాన్యాన్ని తరుగు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం తో సంబంధం లేకుండా కాంట వేసి మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు.గత వర్షాకాలంలో జరిగిన పంట నష్టానికే బాధిత రైతులకు ఇస్తామన్న పరిహారం సొమ్మును ప్రభుత్వం ఇప్పటి వరకూ చెల్లించలేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా వ్యవసాయ, రెవిన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం అంచనా వేసి ప్రతి రైతును ఆదుకోవాలని కోరారు.ముందుగా మండల కేంద్రం లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొంగరి శ్రీనివాస్,గుండగాని దుర్గయ్య, కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, గుండగాని రాములు గౌడ్,సోమన్న,దూదిగాని లింగయ్య,వీరోజీ, మహేందర్,భాస్కర్,వెంకటేష్,సాయి కిరణ్, వెంకటేష్, సమ్మద్ పాషా,నరేష్ నాయక్,అలిజార్ తో పాటు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలంటూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి

**మిర్యాలగూడ, నవంబర్ 03,( ప్రజాజ్యోతి ):** ఏరియా ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలంటూ సోమవారం సిపిఐ



నాయకులు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూమిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పటల్ కు టౌన్ తోపాటు చుట్టుపక్కల ఆరు మండలాల నుండి పేషెంట్లు పెద్ద సంఖ్యలో వస్తారన్నారు. కానీ అక్కడ డాక్టర్లు నిర్లక్ష్యం చేయటం వలన ఇన్ పేషెంట్లుకు సరి అయిన వైద్య అందక ఇబ్బందులకు గురవుతున్నా పరిస్థితి ఉందన్నారు.ప్రతిరోజు డ్యూటీ డాక్టర్లు 10 గంటల వచ్చి12 గంటల లోపే వెళ్లి పోతున్నారని, డాక్టర్లకు ప్రైవేటు హాస్పిటల్ లు ఉండటం వలన సమయపాలన పాటించకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా నర్సుల బదులు వార్డు బాయ్ లు కూడా ఇంజక్షన్లు,సెలయన్ బాటిల్స్ పెడుతున్నారని దానివలన పేషంట్లకు ఇబ్బందిఅవుతుందన్నారు. ఏరియా హాస్పిటల్ లో సరైన మౌలిక వసతులు లేక పేషెంట్లు అనేక ఇబ్బందులు గురవుతు న్నారన్నారు.ఒక వార్డులో ఒకటే వాష్ రూమ్ ఉండటం వలన ఆడవాళ్లు, మగవారు ఒకే రూమ్ ఉపయోగించలేక చాలా ఇబ్బందులు గురవుతున్నారన్నారు. వార్డుల వారిగా చూస్తే కొన్ని వార్డులలో లైట్లు కొన్ని వార్డులలో ఫ్యాన్లు లేక.మంచినీటి వసతులు లేక పేషెంట్లు ఇబ్బందుల గురవుతున్నారని, అత్యవసర సమయంలో గర్భిణీ స్త్రీలు డెలివరీ కోసం పోతే వెంటనే ఆమెకు ఇబ్బంది ఉన్నదని జిల్లా హాస్పిటల్ నల్లగొండకు రాస్తాము పోవాలని చెపుతున్నారని వారన్నారు. ఈ హాస్పిటల్ పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు, పై అధికారులు దృష్టి సారించి యుద్ధ ప్రాతిపదిక డాక్టర్లు సక్రమంగా డ్యూటీ చేసే విధంగా,అదేవిధంగా మౌలిక వసతులు కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శిలు అంజనపల్లి రామలింగం, జిల్లా యాదగిరి, మండల కమిటీ సభ్యులు గూగుల్ యాదగిరి,మహిళా సమైక్య నియోజకవర్గ అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ,మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్కే షమీం, బంటు రాజేశ్వరి, బోస్కో పరమేష్,విజయ,డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు కట్ట కు గండి

**నీట మునిగిన పత్తి వరి పంటలు**

**మట్టి పోసి మరమ్మతులు చేసిన అధికారులు**

**ఐదేళ్ల తర్వాత నిండిన మేళ్లచెరువు**

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 03, (ప్రజాజ్యోతి) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గుట్టల మధ్యలో ఉన్న మేళ్లచెరువు ఐదేళ్ల తర్వాత మళ్లీ



నీటితో కలకలాడుతున్నది. 2020 అక్టోబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు చెరువు నిండి అలుగు పోసింది. మళ్లీ 5 ఏళ్ల తర్వాత అక్టోబర్ నెలలోనే మేళ్లచెరువు నిండి అలుగు పోయడానికి సిద్ధంగా ఉంది. అదే సమయంలో కట్టకు ఒకవైపు గండిపడడంతో వర్షపు నీరు వెళ్లిపోయే ప్రమాదం ఏర్పడింది. ఈ గండి ద్వారా నీరు వెళితే చెరువు కట్టకే కాకుండా పంటలకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడేది. ఈ విషయాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చిలువేరు అంజయ్య వీడియోలు, ఫోటోల ద్వారా సోషల్ మీడియాలో పెట్టి అధికారులకు చేరవేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి మండల తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ ఏఈ జానయ్య, రెవెన్యూ అధికారులు జుబేర్, వెంకన్న లకు సమాచారమిచ్చి వారిని వెంట తీసుకెళ్లి రైతులతో కలిసి పరిశీలించారు. అధికారులు వెంటనే జెసిబి యంత్రాన్ని పిలిపించి గండిపడిన ప్రాంతాన్ని మట్టితో పూడ్చి మరమ్మత్తు చేయించారు. ఐదు సంవత్సరాల క్రితం కూడా ఇలాగే ప్రస్తుతం పడిన గండికి కొంత దూరంలో కట్టకు గండి ఏర్పడింది. అప్పట్లో కట్టకు ప్రమాదం ఏర్పడడంతో మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ జెసిబి యంత్రంతో కట్టను మరమ్మత్తు చేయించారు. విషయం తెలుసుకున్న పలువురు కాంగ్రెస్ నేతలు చెరువు కట్ట వద్దకు వెళ్లి మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఐదు సంవత్సరాల తర్వాత మేళ్లచెరువు నిండింది. అలుగు పోయడానికి సిద్ధంగా ఉన్నది. చెరువు నిండడంతో నీటిలో వరి, పత్తి పంటలు మునిగిపోయాయి. దీంతో రైతులకు భారీగా నష్టం వాటిల్లింది. ఇలా నీరు చేరిన అన్ని చెరువులలోనూ పంటలు నీటిలో మునిగిపోయాయి. చెరువులలోనే కాకుండా వర్షాలకు ఇప్పటికే పత్తి వరి పంటలు తీవ్రంగా నష్టపోయి అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. చేతికొచ్చిన వరి, పత్తి పంటలు మొలకెత్తుతున్నాయి. వరి పంటను కోయడానికి వీలు లేకుండా అడ్డంగా పడిపోయాయి. పత్తి పంటలు చేనుపైనే మొలకెత్తి రైతులు నష్టపోయారు. వర్షాలలో పత్తిని తీయటానికి కూలీల కొరత సైతం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నది. పంటల కోసం పెట్టిన పెట్టుబడులు సైతం రాక రైతులు నష్టాల పాలయ్యారు.

## అనాధ ఆశ్రమంలో పిల్లలకు ఆర్థికసహాయం అందించిన కాంగ్రెస్ నాయకులు



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 3 (ప్రజాజ్యోతి)** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ఎన్నికల ప్రచారానికి వెళుతున్న మార్గంలో శ్రీ ఆదర్శ ఫౌండేషన్ లో అనాధ పిల్లలను అక్కడున్న పరిస్థితులను చూసి హృదయాలు చలించిపోయి పిల్లలకు ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నాయకులు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశానుసారంతో హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో 364 బూతుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న సమయంలో శ్రీ ఆదర్శ ఫౌండేషన్ అనాధ పిల్లలు కనబడడంతో నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ నాయకులు వారి పరిస్థితిని చూసి వారికి తోచిన ఆర్థిక సహాయం చేశారు. భూత్ ఇన్చార్జి సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాకారాం రవి, డిసిసి కార్యదర్శి గొల్ల ఎర్రన్న, చిన్న వాల్గోట్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి జూబ్లీహిల్స్ లో ప్రచారం చేస్తున్నారు.

## లొంక ఆలయాన్ని దర్శించుకున్న జెడ్పి డిప్యూటీ సీఈవో





**నిజామాబాదు రూరల్: నవంబర్, 3 (ప్రజా జ్యోతి)** శ్రీ లంక రామస్వామి ఆలయ మహా క్షేత్రాన్ని సోమవారం దర్శించుకున్న జడ్పి డిప్యూటీ సీఈవో సాయన్న.సిరికొండ మండల కేంద్రం నుండి ఏడు కిలోమీటర్ల దూరంలో గల దట్టమైన అడవిలో గల స్వయంభు సాక్షాత్ శ్రీ లొంక రామలింగేశ్వర స్వామి ఆలయ మహాక్షేత్రమును కార్తిక మాసం సందర్భంగా సోమవారం నిజామాబాద్ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సాయన్న సతీసమేతంగా స్వయంభు శివలింగానికి అభిషేకం చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు డిప్యూటీ సీఈఓను కోరగా తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఆలయ అభివృద్ధి కొరకు అందిస్తానని సీఈఓ తెలపడం జరిగింది. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి, స్వామివారి ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అర్చకులు దండాల నాగరాజు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అవదూత గంగాధర్, బాడాల సంతోష్,తాళ్ల ధనుంజయ్, రాజేశ్వర్,గాండ్ల చిరంజీవి, బాలయ్య, సాంబయ్య, రాజన్న,నరేష్,ప్రశాంత్,సందీప్, పాల్గొన్నారు.

## ప్రజావాణికి 111 దరఖాస్తులు



**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 3. (ప్రజాజ్యోతి)** కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలను అధికారులకు తెలియజేశారు. అర్జీల స్వీకరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, మదన్ మోహన్, సీఈవో చందర్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ , ఏవో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించి సంబంధిత శాఖాధికారులకు అప్పగిస్తూ తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. తహసిల్దార్లు, శాఖాధికారులు ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఆయాశాఖలకు సంబంధించి ప్రజావాణి దరఖాస్తుల పై ఆరా తీస్తూ దరఖాస్తులు పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 111 దరఖాస్తులు ప్రజావాణికి అందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ గ్రీవెన్స్ లో ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సదాశివనగర్ నూతన టౌన్ అధ్యక్షులుగా నిమ్మల బోయిన గంగాధర్ ఐటీ సెల్‌గా నరేందర్



**సదాశివనగర్ నవంబర్ 3 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సదాశివ నగర్ నూతన టౌన్ అధ్యక్షులుగా నిమ్మల బోయిన గంగాధర్, ఐటీ సెల్ గా నరేందర్ ను నియమించారు. ఈ సందర్భంగా వారికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్ని బూతులను పటిష్టం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గరిడే రవీందర్రావు, జిల్లా నాయకులు, పదాధికారులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోయా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

– సొసైటీ చైర్మన్ సాయికుమార్





**గాంధారి, నవంబర్ 3 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలో సోమవారం రోజు సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా సొసైటీ చైర్మన్ పెద్దబూరి సాయికుమార్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజలింగం పాల్గొన్నారు. పెద్దబురి సాయికుమార్ మాట్లాడుతూ రైతులు తమ పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు మధ్యవర్తుల చేత మోసపోకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారానే అమ్మకాలు జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు.వ్యవసాయ అధికారి రాజలింగం మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎఫ్ఏక్యూ ప్రమాణాల ప్రకారం పరిశీలించామని తెలిపారు. క్వింటాకు ₹5,328 రూపాయల మంచి ధర లభిస్తుందని పేర్కొన్నారు. రైతులు మార్కెట్‌లో కాకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే సోయాబీన్ విక్రయించి లాభపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## 2 లక్ష రూపాయల ఎల్వోసి అందజేత

– నిమ్స్‌లో చికిత్స కోసం ఎమ్మెల్యే

– వేముల భరోసా



**మోర్తాడ్ నవంబర్ 3(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండలం కేంద్రానికి చెందిన అమ్రీన్ బేగం ఇటీవల అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పిటల్లో చికిత్స కోసం చేరడంతో విషయంని స్థానిక ప్రజాప్రతి నిధులతో బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి తదుపరి మెరుగైన చికిత్స కొరకు 2లక్షల రూపాయల ఎల్వోసి మంజూరు చేయించి ఎల్ ఓసి కాపీని బాధిత కుటుంబ సభ్యులకు సోమవారంహైదరాబాద్ లోని నివాసంలో అందజేశారు. నిరుపేదలమైన మాకు మెరుగైన వైద్య చికిత్స కొరకు 2లక్ష రూపాయల ఎల్ఓసి మంజూరు చేసిన ప్రశాంత్ రెడ్డి మేలు మర్చి పోలేమని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, తుమ్మలను కలిసిన మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్





**బాన్సువాడ ఆర్‌సి, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ సలహాదారులు పొచ్చంపల్లి సుదర్శన్ రెడ్డి ని ఆయన నివాసంలో మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను సతీష్ శాలువాతో సన్మానించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రాంబాబు, మాజీ సర్పంచ్ గైని మారుతి, మాజీ సర్పంచ్ దండు గంగాధర్, మాజీ ఎంపీటీసీ అంజయ్య, మాజీ జెడ్పిటిసి స్వరూప శ్రీనివాస్ యాదవ్, సాయిరాం, తిమ్మాపూర్ కాంగ్రెస్ నాయకులు
రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణం స్థలం మార్పు కోరిన అఖిలపక్ష నాయకులు



**రాజంపేట నవంబర్ 3 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని మద్యం దుకాణం స్థలం మార్పు చేయాలని అఖిలపక్ష నాయకులు, గ్రామస్తులు కలిసి కామారెడ్డి జిల్లా ఎక్సైజ్ శాఖ ఎస్.ఈ. గారికి వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు శాంతి వాతావరణం నెలకొల్పడానికి వైన్‌షాప్‌ను ఇతర ప్రదేశానికి మార్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బని శ్రీకాంత్, సుధాకర్ రెడ్డి, బెస్త చంద్రం, చింతల స్వామి, కాసం ప్రసాద్, ఎం.డి. జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలి

**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి)** బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల



అధ్యక్షులు డాకయ్య మాట్లాడుతూ... ఈనెల 5వ తేదీన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ డిచ్ పల్లి కి వస్తున్న నేపథ్యంలో బాన్సువాడ డివిజన్ నుంచి భారీ సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు డాకయ్య, హన్మాండ్లు, మోహన్, పోషయ్య, బాలరాజు, తీర్మాలాపూర్ పోషయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండోవ వార్డులో సీసీరోడ్డు పనులు ప్రారంభం



**ఎల్లారెడ్డి, నవంబర్– 3(ప్రజా జ్యోతి):** పట్టణంలో రెండోవ వార్డులో గత కొంతకాలంగా ఆగిపోయిన సీసీ రోడ్డుతో పాటు పలు అభివృద్ధి పనుల గురించి 2వ వార్డు మాజీ కౌన్సిలర్ మంచిర్యాల మహేశ్వరి విద్యాసాగర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా హైదరాబాద్ వెళ్లి ఎమ్మెల్యే దృష్టికి సమస్య తీవ్రతను వివరించడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అధికారులను కాంట్రాక్టర్లను వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించడంతో సోమవారం పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచిర్యాల విద్యాసాగర్, పాషా, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో గాయపడిన కార్మికుడికి పంచాయతీ కార్యదర్శుల సహాయం



**రాజంపేట నవంబర్ 3 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలం ఎల్లాపూర్ తాండ గ్రామానికి చెందిన బానోత్ అంబర్ సింగ్ విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. దీపావళి పండుగ సందర్భంగా గ్రామంలో వీధి దీపాలు బిగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి 60% పైగా శరీరం కాలిపోయింది. మొదట కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అనంతరం మెడికేర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబం పేదరికంలో ఉ ఒడటంతో వైద్యం కోసం రాజంపేట మరియు జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు ముందుకు వచ్చి రూ.17,000 సహాయంగా అందజేశారు. సోమవారం రోజున బాధితుడి ఇంటికి వెళ్లి సొమ్మును అందజేసి, కుటుంబానికి మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, ఏపీఓ శృతి, రాజంపేట మండల పంచాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్షుడు రామకృష్ణ, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సిబ్బంది మరియు ఎల్లాపూర్ తాండ గ్రామస్థులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ బీజేపీ నేతల ఆందోళన: దిష్టిబొమ్మ దహనం



**రాజంపేట నవంబర్ 3 (ప్రజా జ్యోతి)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు భారత గౌరవాన్ని, సైనికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ, రాజంపేట మండల బీజేపీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల అధ్యక్షుడు సావుసాని సంపత్ రెడ్డి మాట్లాడుతూ “ఆపరేషన్ సింధు ద్వారా భారత సైనికులు ప్రపంచానికి గర్వకారణం అయ్యారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి దేశ ప్రజల మనోభావాలను కించపరిచేలా మాట్లాడారు” అని విమర్శించారు. వెంటనే సైనికులకు, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పిట్ల శీను, గ్రామ అధ్యక్షులు సాయి రెడ్డి, రాము రాజిరెడ్డి, కుమ్మరి రమేష్, నరేష్, రాజిరెడ్డి, బల్ల కిషోర్, సంతోష్, శేఖర్ తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రిలింగేశ్వరా ఆలయానికి డిజిటల్ బోర్డు వితరణ





**నాగిరెడ్డి పేట్, నవంబర్ 03 (ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ త్రిలింగేశ్వరా ఆలయానికి రాఘవపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు కర్ణం సత్యనారాయణ రూ.10 వేలు విలువచేసే ఓం నమ:శివాయ అనే డిజిటల్ బోర్డుని సోమవారం దేవాలయానికి వితరణ చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమ్మ దత్తు తెలిపారు.ఆలయానికి డిజిటల్ బోర్డు వితరణ చేసిన సత్యనారాయణను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.కార్తీకమాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని మండలంలోని తాండూర్ గ్రామంలో వెలసిన మహిమాన్విత త్రిలింగ రామేశ్వరాలయంలో భక్తుల తాకిడి పెరిగింది. మరియు భక్తుల శివ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక అభిషేకాలు పూజలు చేయడం జరిగింది. అనంతరం మహిళలు కార్తీక దీపారాధన చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

## ప్రభుత్వం రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్

**బాన్సువాడ ఆర్‌సి అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)** పేద విద్యార్థుల ఉన్నత విద్యకు భరోసాగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్ పథకం గత నాలుగేళ్లుగా నిలిచిపోయి బకాయిలు వేల కోట్ల రూపాయల వరకు చేరుకున్నాయి. ప్రభుత్వం గతంలో విడతల వారీగా రీయింబర్స్మెంట్ చెల్లిస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేయలేదని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేశాయి. దీపావళి కంటే ముందు రూ.1200 కోట్లు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, కేవలం రూ.300 కోట్లు మాత్రమే విడుదల చేసి మిగిలిన రూ.900 కోట్లను ఇంతవరకు చెల్లించలేదని వారు తెలిపారు. ఈ పరిస్థితుల్లో కళాశాలలు నడపడం కష్టంగా మారిందని, పెండింగ్ టోకెన్లను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని యాజమాన్యాలు డిమాండ్ చేశాయి. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిరసనగా ఈ నెల 3వ తేదీ నుండి తెలంగాణ వ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థలన్నీ బంద్‌కు పిలుపునిచ్చాయి. దానికి అనుగుణంగా బాన్సువాడ, పిట్లం, బిచ్కుంద, జుక్కల్ మండలాల్లోని అన్ని కళాశాలలు బంద్‌లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు సయ్యద్ హకీమ్, శ్రీనివాస్ రెడ్డి, శుభాష్ గౌడ్, దామోదర్ రెడ్డి, గిరిధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేయాలని కోరారు.

## చీకట్లో ఇక్కట్లు



**భిక్కనూరు అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు పట్టణంలోని తెలంగాణ విద్యార్థి పరిషత్ మండల అధ్యక్షుడు దేవుని భరత్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ కి వినతి పత్రాన్ని సమర్పించాడు ఈ సందర్భంగా దేవుని భరత్ మాట్లాడుతూ.. ఎల్లమ్మ ఆలయ సమీపంలో గల వంతెన వద్ద లైట్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీ స్వయంభూ సిద్ధరామేశ్వర లింగ ఆలయ దర్శనానికి వెళ్లే భక్తులకు కూడా ఇబ్బందిగా ఉందని, గురజాకుంటా,రేగట్లపల్లి గ్రామాల ప్రజలు ఈ దారి గుండా నే వెళ్లాలి కాబట్టి, అక్కడ ఐమాక్స్ లైట్లు ఏర్పాట్లు వేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం ద్వారా కోరాడు ఈ కార్యక్రమంలో విజయ్, రంజిత్, దేవేందర్, కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

– జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్ధిపేట,నవంబర్ 03, (ప్రజాజ్యోతి) : జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రభుత్వ నిర్మాణాల శాశ్వత పునర్నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ హేమావతి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ , ఆర్, బి శాఖ పరిధిలోని లో లెవెల్ వంతెనలు, కల్వర్టులు, రోడ్లు వర్షాల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఈ నిర్మాణాల శాశ్వత పునరుద్ధరణకు సంబంధిత అధికారులు వివరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు.వర్షాలతో పాడైన ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ భవనాలు మరమ్మత్తు పనుల కోసం కూడా అధికారులు త్వరితగతిన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.ధాన్యం కొనుగోలు సీజన్ నేపథ్యంలో, రైతులు కోత అనంతరం ధాన్యాన్ని తేమశాతం నిర్ణీత స్థాయికి వచ్చే వరకు ఆరబెట్టిన తర్వాత మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసిపోకుండా వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు రైతులకు సరైన అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ హైమావతి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ భవ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్

– బిజెపి మండల అధ్యక్షుడు జిగిరి అమర్



మిడిదొడ్డి, నవంబర్ 3, ( ప్రజా జ్యోతి ) : ఇటీవల వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తడిసిన మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జిగిరి అమర్ డిమాండ్ చేశారు. సోమవారం మిడిదొడ్డి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద బిజెపి నాయకులతో కలిసి తడిచిన మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో రైతుల కష్టాలు మరింత పెరిగాయి. ధాన్యం తడవడంతో రైతులు ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారు. ప్రభుత్వమే వెంటనే తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి, రైతులకు న్యాయం చేయాలని అన్నారు. తేమశాతం ఆధారంగా కొనుగోలు చేయడం, ఒక్క రైతు నుంచి 18 క్వింటల్లు మాత్రమే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెప్పడం సరికాదని ఆయన తీవ్రంగా విమర్శించారు. రైతులపై పెట్టిన ఈ తరహా షరతులను వెంటనే తొలగించి, ప్రతి రైతు వద్ద ఉన్న మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని, ఫార్మర్ బంధు, పంట బీమా వంటి పథకాలు కూడా సక్రమంగా అమలవడం లేదని ఆయన అన్నారు. రైతుల పక్షాన బిజెపి ఎప్పుడూ నిలుస్తుందని, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పంట నమోదు చేసుకోని రైతుల ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఎలుముల దేవరాజు, మొగుళ్ల మల్లేష్ యాదవ్, చంద్రకుమార్, కోటి, తోపాటు రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు రైతు సంఘ పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి




సిద్ధిపేట రూరల్ ,నవంబర్ 03, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ ఉపఎన్నికలపై శ్రద్ధ పెట్టినంత , రాష్ట్రంలోని లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు, పెండింగ్ స్కాలర్షిప్ లపై పెట్టడం లేదని యుఎస్ఎఫ్ఐ సిద్ధిపేట జిల్లా సహాయ కార్యదర్శి పుట్ల హేమంత్ అన్నారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా హేమంత్ మాట్లాడుతూ గతంలోనే తెలంగాణలోని ప్రైవేటు ఇంటర్ , డిగ్రీ కళాశాల యాజమాన్యాలు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపినప్పుడు మొదటి విడతగా 600 కోట్లను విడుదల చేస్తానని చెప్పి మాట తప్పిందన్నారు. ఈరోజు రాష్ట్రంలో చాలా కళాశాలలు స్వచ్ఛందంగా బందు చేశాయన్నారు . ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న నిధులను విడుదల చేయకపోతే కళాశాలల యాజమాన్యాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు మణికంఠ, వరుణ్, వినయ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# అందే గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





మిరుదొడ్డి, నవంబర్ 3, ( ప్రజా జ్యోతి ) : మిరుదొడ్డి మండల పరిధిలోని అందే గ్రామంలో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు బిజెపి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు కడారి యాదగిరి మాట్లాడుతూ మెదక్ ఎంపీ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశమన్నారు. గ్రామానికి చెందిన సుకూరి బాల్ లక్ష్మి, రాజులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది అన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన పేదవారు ఆసుపత్రిలో చికిత్స పొందినట్లయితే వారికి సీఎం రిలీఫ్ ఫండ్ కొంతమేరకు తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెక్క కిష్టయ్య, కిష్టయ్య, బిజెపి కార్యకర్తలు అఖిల్, నవీన్, బాల కనకరాజు, దండబోయిన సత్తయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారిగా తిరుపతి



చిన్నకోదూరు, నవంబర్03,(ప్రజా జ్యోతి): మండల విద్యాధికారిగా పాశికంటి తిరుపతి సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. మండల పీఆర్టీయు అధ్యక్షులు భీమ్ రెడ్డి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ లు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వరరావు, పిఆర్టియు సీనియర్ నాయకులు సీతారాములు, శ్రీనివాస్ రెడ్డి, అనిల్ తదితరులున్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులను అభినందించిన కలెక్టర్

– శాలువాతో సన్మానించిన డీఈవో





దుబ్బాక ప్రతినిధి నవంబర్ 03( ప్రజా జ్యోతి) ప్రయాస్ -2025 కు జాతీయస్థాయిలో ఎంపికైన లచ్చ పేట మోడల్ స్కూల్ విద్యార్థులు ఎండి అజీజ్, బానోత్ శివ గైడ్ టీచర్ జ్యోతి మరియు ప్రిన్సిపల్ బుచ్చిబాబు గార్లను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హైమావతి , జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... జాతీయస్థాయిలో మన రాష్ట్రం నుండి ఎంపికైన ఏకైక పాఠశాల మన సిద్దిపేట జిల్లాకు చెందినది కావడం గర్వించదగిన విషయమని డీఈఓ అన్నారు. గతంలో ఇస్రో పరిశోధనా శిక్షణా కేంద్రానికి ఇదే పాఠశాల నుండి విద్యార్థులు ఎంపిక కావడాన్ని గుర్తు చేశారు. అజిజ్ తయారుచేసిన పరికరాన్ని చూసి విద్యార్థి అజీజ్ ను ప్రోత్సహించిన గైడ్ టీచర్ ను కలెక్టర్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

– జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు



మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 3: మెదక్ జిల్లా శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నవంబర్ 3 నుండి 30 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ %-% 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, తెలిపారు.ఈ సమయంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఏవిధమైన ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు.అలాగే ప్రజల/ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్టవ్యతిరేక చర్యలు, అశాంతి సృష్టించే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసులు చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# నల్లవాగు ప్రాజెక్ట్‌లో చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి





సిర్గాపూర్ నవంబర్ 03(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్ట్ లో సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి 100% రాయితీ పై నల్లవాగు ప్రాజెక్ట్ లో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈ సంవత్సరం చేప పిల్లలు మొత్తం 11 లక్షల 40 వేయిల చేప పిల్లలను ఈ సంవత్సరం విడుదల చేయడం జరిగిందనీ, ఈ సంవత్సరం విడుదల కొంచెం ఆలస్యం అయ్యింది దానికి బారి వర్షాలు కురవడం అలాగే ఈసారి టెండర్లు కూడా తొందరగా పూర్తి కాకపోవడం ముక్య కరణం అని ఎమ్మెల్యే అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం ఉన్నపుడు చేప పిల్లల కాంట్రాక్టర్లకు 128 కోట్ల రూపాయలు బాగా అయి ఉండడంతో వారు టెండర్లు వేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోగా వాళ్ళ బకాయిలను చెల్లించి మరలా ఇప్పుడు కాంట్రాక్టర్ టెండర్లు వేయడానికి ముందుకు రావడంతో కొంచెం ఆలస్యమైందని, ఇక ముందు అలా జరగదని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర మస్త్యా శాఖ మంత్రి కూడా ఒక గంగ పుత్రుడని వారు కూడా ముదిరాజ్ బిడ్డ అని కాబట్టి గంగ పుత్రుల సమస్యలు వారికి అన్ని తెలుసు కాబట్టి మీ సమస్యలు అన్ని పరిష్కరిస్తారని ఎమ్మెల్యే అన్నారు. చేపలు పెద్దగా అయ్యాక మీరే గ్రామ గ్రామాన తిరిగి అమ్మడానికి కావలసిన సదుపాయోగాలు ప్రభుత్వం కల్పిస్తుందని కావున ఎవరు కూడా దళారులకు తక్కువ ధరకు అమ్మరదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. పేదలకు 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం పేదలకు అందిస్తుందని కాబట్టి ఇలాంటి అవకాశం ఎవ్వరు కూడా వదులుకోవద్దని ప్రతి ఒక్కరు ఉపయోగించి కావాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు గున్నల నర్సింలు, జిల్లా ఏడి, తదితర ఉన్నతాధికారులు, ప్రజలు, గంగ పుత్రులు, కాంగ్రెస్ పార్టీ మండల ముక్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిర్మల్ ఎమ్మెల్యేను కలిసిన బిజెపి నాయకులు



కొండపాక నవంబరు 3( ప్రజా జ్యోతి ) నిర్మల్ ఎమ్మెల్యే బీజేపీ శాసనపక్ష ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డిని చేర్యాల బిజెపి నాయకులు సోమవారం సాయంత్రం కలిశారు. యాదాద్రి భువనగిరి, జనగామ, సిద్దిపేట జిల్లాలలో ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించి తిరిగి వెళుతున్న క్రమంలో వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద ఆయనను కలిసి సమస్యలను విన్నవించారు. సిద్దిపేట జిల్లాలో ఉన్న చేర్యాల ప్రాంతం జనగామ అసెంబ్లీ నియోజకవర్గం ఉండడంతో పలు ఇబ్బందులకు గురవుతున్నామని, జిల్లా ఒకచోట నియోజకవర్గం మరొకచోట ఉండడంతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. ఎంఎల్ఏ ని కలిసిన వారిలో జనగామ జిల్లా బిజెపి అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి అంకుగారి శశిధర్ రెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి ,ఉమారాణి, రాజు, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# హరీష్ రావును పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



వెల్దుర్తి ప్రజాజ్యోతి నవంబర్ 03 మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును వెల్దుర్తి మండల బిఆర్ఎస్ నాయకులు సోమవారం పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నగరంలోని వారి నివాసానికి వెళ్లి బిఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, మోహన్ రెడ్డి, కోదండ కృష్ణ గౌడ్, శాకారం శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, కమ్మరి శ్రావణ్, అరికల వెంకటేశం తదితరులతో కలిసి సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ‘రేషన్ బియ్యం’ అలా వచ్చి.. ఇలా వెళ్లి

– పక్కదారికి పరుగులు తీస్తున్న రేషన్ బియ్యం
– కాసులకు సత్యం న్యాయం గోధుమలు, జొన్నలు
– దర్జాగా దళారుల చెంతకు చేరుతున్న ‘పిడిఎస్’






నర్సాపూర్ (ప్రజాజ్యోతి) పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న చౌక ధరల బియ్యం దళారుల చెంతకు దర్జాగా చేరుతున్నాయి. ప్రతినెల ఒకటవ తేదీన మొదలుకొని పది రోజులపాటు అక్రమ రేషన్ దందా జోరుగా సాగుతోంది. మండలంలో ప్రతి మాసం మొదటి వారంలో లబ్ధిదారుల చెంతకు రేషన్ బియ్యాన్ని ప్రభుత్వం చౌక ధరల దుకాణంతో చేరవేస్తుంది. గ్రామాలలోని ప్రజలు రేషన్ బియ్యం అలా సేకరించి ఇలా వేలం కట్టేస్తున్నారు. దళారులు మధ్యవర్తులను ఆసరాగా చేసుకుని లక్షలు గడిస్తున్నారు. గ్రామాలలో ప్రతి నెల ఒకటవ తేదీ నుండి పదవ తేదీ వరకు అక్రమార్కులు కాసులకు ప్రత్యామ్నాయంగా గోధుమలు, జొన్నలు ఇస్తూ (పిడిఎస్) రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. అలా సేకరించిన బియ్యాన్ని దళారుల చెంతకు దర్జాగా చేరవేస్తున్నారు. పట్టపగలే ఈ అక్రమ రేషన్ బియ్యం పక్కదారికి పరుగులు తీస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు.

# రైతుల ఇబ్బందులు గమనించి హైమాస్ట్ లైట్లు రిపేర్ చేయించిన భిక్షపతి





మిరుదొడ్డి, నవంబర్3,( ప్రజా జ్యోతి ): అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామంలోని ఐకెపి సెంటర్ వద్ద, ఉప్పరి పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు గత కొద్ది రోజులుగా వెలగకపోవడంతో గ్రామస్తులు, రైతులు రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం గ్రామంలోని ఐకెపి సిబ్బంది, కొందరు రైతులు, గ్రామ పెద్దలు రుద్రారం గ్రామానికి చెందిన మల్లన్నగారి భిక్షపతి దృష్టికి తీసుకురాగా, రైతులు మరియు గ్రామ ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన స్వయంగా తన ఖర్చులతో హైమాస్ట్ లైట్ల రిపేర్ పనులను ఈరోజు చేపట్టారు. భిక్షపతి చేసిన సేవా కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, “మా గ్రామం అభివృద్ధికి ఎప్పుడూ ముందుండే వ్యక్తి భిక్షపతి” అని ప్రశంసించారు. రాత్రివేళల్లో ప్రజల రాకపోకలకు, రైతుల సాగు పనులకు ఎంతో ఉపయోగపడే ఈ లైట్లు మళ్లీ వెలిగిపోవడంతో గ్రామంలో ఆనందం నెలకొంది.

# అమీన్‌పూర్‌లో ఈదమ్మ విగ్రహ ప్రతిష్ఠపన

– పాల్గొన్న కాట దంపతులు



పటాన్ చెరు/ప్రజాజ్యోతి అమీన్‌పూర్ మున్సిపాలిటీలో సోమవారం గ్రామ దేవత ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్,సుధారాణి పాల్గొన్నారు. వేదమంత్రోచ్చారణల తో అమ్మవారికి పూజలు నిర్వహించిన కాట దంపతులు గ్రామ ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి, శాంతి, ఐక్యత కోసం ప్రత్యేక పూజలు చేశామని తెలిపారు, కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# మహిళల రక్షణ, భద్రత కోసమే షీ టీంలు పని చేస్తున్నాయి




## పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు




**పరిగి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి) :** మహిళ రక్షణకు భద్రత కోసమే షీ టీంలు పనిచేస్తున్నయని షీ టీం పరిగి సబ్ డివిజన్ ఇంచార్జ్ నర్సింహులు అన్నారు. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం పరిగి పట్టణము లోని బ్రిలియంట్ హై స్కూల్ లో పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ మాట్లాడుతూ మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు. మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అదేవి దంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ మానవ అక్రమ రవాణా తోపాటు మద్యపాన నిషేధం అంతే కాకుండా మహిళలు బాలికలు టి-సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి.సురేష్, ఉపాధ్యాయులతో పాటు షీ టీం సభ్యులు సావిత్రి, శోభ తదితరులు పాల్గొన్నారు.

# మెయిన్ రోడ్‌లో మద్యం షాపులు వద్దు

## తాగిన మైకంలో ప్రమాదాలు





**కేశంపేట నవంబర్ 3 (ప్రజా జ్యోతి) :** కేశంపేట మండల కేంద్రంలో మెయిన్ రోడ్డుపై ఉన్న మద్యం దుకాణాల దగ్గర తరచు ప్రమాదాలు జరుగుతున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.షాద్నగర్ రోడ్డు లోని కనకదుర్గ వైన్స్,సాయి బాలాజీ మద్యం షాపులు ఉండడం ద్వారా మద్యం కోసం వచ్చేవాళ్లు తమ వాహనాలను రోడ్డుపైన ఉంచుతుండడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. అదేవిధంగా మద్యం షాపుల చుట్టు ప్రక్కల నివాసం ఉంటున్న ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. మద్యం సేవించిన మందుబాబులు మద్యం మత్తులో అక్కడే మూత్ర విసర్జన చేస్తుండడంతో దుర్గంధం వెదజల్లుతుం దని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దుకాణాలు ఈనెల ఆఖరితో ముగుస్తుండడంతో డిసెంబర్ ఒకటో తేదీ నుండి మొదలయ్యే కొత్త మద్యం దుకాణాలను మెయిన్ రోడ్డుకు దూరంగా ఉండేటట్లు చూడాలని కోరారు మద్యం మెయిన్ రోడ్డుకు దగ్గరలో ఉండడం ద్వారా యువకులు మద్యానికి అలవాటు పడుతున్నారని వాపోతున్నారు ఆరుగాలం ఎండనక వాననక కష్టం చేసి సంపాదించిన డబ్బును ఇంట్లో ఎవరికి తెలియకుండా తీసుకువెళ్లి మద్యం సేవిస్తున్నారని వాపోతున్నారు. ఇకనైనా మద్యం షాపులను మెయిన్ రోడ్డుకు దూరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను నాయకులను కోరుతున్నారు గతంలో జరిగిన ప్రమాదాల తీరుగా మరల జరగకుండా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# రాజీవ్ నగర్‌లో గండమ్మ తల్లి దేవాలయంలో గర్భాలయ గోపురం

**- కలశ ప్రతిష్ఠ - ఆలయ కమిటీ చైర్మన్ మిరియాల రాఘవరావు**

**శేరిలింగంపల్లి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ రాజీవ్ నగర్‌లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ గండమ్మ తల్లి దేవాలయంలో నూతనంగా నిర్మించిన గర్భాలయ గోపురం,కలశ ప్రతిష్ఠ కార్యక్రమాలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ మిరియాల రాఘవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో మిరియాల ప్రీతం, మిరియాల యామిని దివ్య దంపతులు గోపూజ,గణపతి పూజ, పుణ్యాహవచనము, పంచద్రవ్య ప్రసనం, హోమాలు, కలశ స్థాపన, పూర్ణకుంభాభిషేకం వంటి విశిష్ట పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాదం పంపిణీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు, కాలనీవాసులు, అతిథులు పెద్ద సంఖ్యలో అన్న ప్రసాదాన్ని స్వీకరించి మంగళకరమైన వాతావరణాన్ని ఆస్వాదించారు. కార్యక్రమంలో మార్చుపడిన అనంతరం ఆలయ



కమిటీ చైర్మన్ మిరియాల రాఘవరావు మాట్లాడుతూ... అమ్మవారు ఎంతో పవర్ఫుల్. మొక్కులు అన్నీ తీర్చే మహాశక్తిగా ప్రజలందరూ అమ్మవారిని నమ్ముతున్నారు. అమ్మవారిని కొలుచేందుకు అత్యధికంగా భక్తులు తరలివస్తున్నారు అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో చందానగర్ డివిజన్ ప్రజలు, కాలనీవాసులు, శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్



గౌడ్,కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రఘునాథ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు, అన్న ప్రసాద వితరణతో ఆలయ పరిసరాల్లో భక్తి-ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది. దేవస్థాన అభివృద్ధికి అందరి సహకారం అవసరమని మిరియాల ప్రీతం అన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి



## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లోగల నెహ్రూనగర్ బస్తీ దావఖానలో జన శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యూటిషన్ శిక్షణ కోర్స్ ఇన్స్టిట్యూట్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా జన శిక్షణల ద్వారా ఉపాధి మార్గాలను ఎంచుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కార్పొరేటర్ సూచించారు.మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో బ్యూటిషన్ శిక్షణ నేర్చుకునే మహిళలకు తన వంతు సహకారం ఎల్లపుడు అందిస్తానని హామీ ఇచ్చారు.బస్తీ దవఖానాలోని పై ఫ్లోర్ లో బ్యూటిషన్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కు వెసులుబాటు కల్పించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కి జన శిక్షణ సంస్థాన్ వారు శిక్షణ పొందే మహిళలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రాంమోహన్ రెడ్డి,ప్రోగ్రామ్ అసోసియేట్ స్వప్న రెడ్డి,వహీద్,టీచర్ ఇర్ఫాన,తన్వీర్ బేగం, మహేందర్ సింగ్,జగదీశ్, సర్వేష్ కుమార్, షబాజ్, సంపత్,జన శిక్షణా సంస్థాన్ సిబ్బంది, శిక్షకులు, శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కూకట్ పల్లి, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :** కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "వెంకట రమన లామినేషన్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ లో సోనీ కుమారి అనే కార్మికురాలు గత పదిహేను రోజుల నుంచి కంపెనీ లో పనిచేసేవారు. రోజులాగే కంపెనీ లో పనిచేస్తుండగా అకస్మాత్తుగా సోనీ కుమారి కార్మికురాలు మీద మిషన్ పడి మరణించింది. సోనీ కుమారి మరణించడం పట్ల భర్త రాజ్ కుమార్ వాళ్ల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. కంపెనీ యజమాన్యం భర్త రాజ్ కుమార్ పట్ల నిర్లక్ష్యం చేస్తూ కుటుంబానికి అండగా నిలవాల్సిన యజమాన్యం పట్టించుకోకపోవడంతో సోనీ కుమారి కుటుంబ సభ్యులకు ఏం చేయాలో అర్థం కాక మనకు ఎవరైతే న్యాయం చేస్తారని తోటి కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "వెంకటరమణ లక్ష్మీ నేషన్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలు మార్లు చర్చించి, సోనీకుమారి కార్మికురాలి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం రూ. 5,00000/- (ఐదు లక్షల) రూపాయలు, అలాగే అంతిమక్రియలకి 75 వేల రూపాయలు మొత్తం కలిపి భర్త రాజ్ కుమార్ కి (5లక్షల 75 వేల) రూపాయలు ఇప్పించాడు. చనిపోయిన కార్మికురాలు భర్త మాట్లాడుతూ మా కుటుంబ సభ్యులకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంధి వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి) :** చేవెళ్ల, మీర్జగూడలో సోమవారం తెల్లవారుజామున జరిగిన ఆర్టీసి బస్సు ప్రమాదం పైన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రంధి వ్యక్తం చేశారు. మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి అండగా ఉండాలని తెలిపారు. గాయపడ్డ ప్రయాణికులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి సూచించారు. మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్ధిస్తూన్నానని తెలిపారు.

# బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి) :** చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్.టి.రామ్మోహన్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యు లతో మాట్లాడి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న బాధితులకు ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# చేవెళ్ల బస్సు ప్రమాదంపై రవీందర్ యాదవ్ దిగ్భ్రాంతి





**శేరిలింగంపల్లి,నవంబర్ 03 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు,టిప్పర్ ఢీకొన్న ఈ దుర్ఘటనలో 17 మంది ప్రయాణికులు మృతి చెందడం పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన సంతాపం తెలిపారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని, మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మెరుగైన రోడ్లను వేయాలని ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి నివాళులు అర్పించిన రవీందర్ యాదవ్



- మాజీ మంత్రి హరీష్ రావు సోదరుడు మహేష్‌తో కలిసి నివాళులు
- ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తన్నీరు సత్యనారాయణ
- తన్నీరు సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన

**శేరిలింగంపల్లి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి):** మాజీ మంత్రి హరీష్ రావును శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పరామర్శించారు. కోకాపేట్ లోని క్రిన్స్ విల్లాలోని ఆయన నివాసంలో కలిసి రవీందర్ యాదవ్ వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. ఇటీవల తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన రవీందర్ యాదవ్.. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని వెల్లడించారు. అలాగే హరీష్ రావు సోదరుడు మహేష్ ను సైతం కలిసి సానుభూతిని తెలిపారు.

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేసే కార్మికుల పీఫ్ వివరాలు తెలపాలి

**- ఏఐటీయూసీ మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఏసు రత్నం**



**కుత్బుల్లాపూర్ నవంబర్ 3(ప్రజా జ్యోతి) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల మరియు ఉద్యోగాల పిఎఫ్ లో జమాయినా వాటి వివరాలు తెలపాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్ సుందర్ కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం మాట్లాడుతూ గ్రామపంచాయితీగా ఉన్నపుడు పిఎఫ్ పాసుబుక్లు ఇచ్చే వారు అందులో అని వివరాలు ఉండేవి.

ఇప్పుడు ఆన్లైన్ అయినా తరువాత కార్మికులకు పిఎఫ్ సంబందించిన ఎలాంటి వివరాలు అందుబాటులో లేవు. అని గుర్తు చేశారు. అందుకే ప్రతి మూడు నెలలకి పిఎఫ్ వివరాలు నోటీస్ బోర్డు పై పెట్టాలని తద్వారా కార్మికులకు పిఎఫ్ వివరాలు అందుబాటులో ఉంటాయి అని వారు సూచించారు. ఈ కార్యక్రమం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్, యాదయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులు రోడ్లమీదకి రావటంతో అంతరాయం చోద్యం చూస్తున్న జిహెచ్ఎంసి అధికారులు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** రైతు బజార్ చిరు వ్యాపారులు రోడ్ల ముందుకు రావడంతో అనేక ట్రాఫిక్ సమస్య యాక్సిడెంట్ ప్రమాదాలు జరుగుతున్నవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతు బజార్ వచ్చే పోయే వాళ్లకి చాలా ఇబ్బందికరంగా మారుతున్న కారణంగా పలు మార్లు వాళ్ళకి చెప్పడం కూడా జరిగింది తదుపరి జిహెచ్ఎంసి బృందం మరియు ఏ ఎమ్ హెచ్ ఓ నాగేశ్వర్ అలాగే ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గట్టు మల్లయ్య బృందం రావడంతో అంతా సెట్ బ్యాక్ చేయించడం జరిగిందని ఎంవైజి సేవాసమితి నాయకులు సాయికిరణ్ గౌడ్ తెలియజేశారు.

# గత టిఆర్ఎస్ పాలకులు ఎవరికి వారు రాష్ట్రాన్ని దోచుకున్నారు

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి**

**- టిపిసిసి ప్రధాన కార్యదర్శి బండి రమేష్**



**కూకట్ పల్లి, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఓపెన్ ఇక అవినీతికి అభివృద్ధికి మధ్య జరుగుతున్న పోరాటమని గత బిఆర్ఎస్ పాలకులు ఎవరికివారు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి సోమవారం మధురా నగర్ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని దీన్ని కొనసాగించాలంటే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి తప్పనిసరిగా గెలవాలని సూచించారు. పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బాగా చదువుకున్న, సేవా భావం ఉన్న వ్యక్తి అని అలాంటి వ్యక్తిని గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. విస్తృతంగా కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కృష్ణ రాజ్ పుత్, మేకల రమేష్, కుక్కల రమేష్, సతీష్ గౌడ్, ప్రవీణ్ కుమార్, మోయినుద్దిన్, మల్లేష్ గౌడ్, హనుమంతరావు, జమీర్, జమీల సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**- బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**



**బాలానగర్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ను భారీ మెజారిటీతో గెలిపించాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సోమవారం ఎర్రగడ్డ డివిజన్ స్థానిక నాయకులతో కలిసి బూత్ నంబర్ 392 లో సిద్ధిపేట నుండి పరిశీలకులుగా వచ్చిన మున్సిపల్ చైర్మన్ రాజ నర్సు, వారి బృందంతో కలిసి బస్తీలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతా గోపినాథ్ కి భారీ మెజారిటీ లో గెలిపియాలని ప్రచారం చేశారు. అనంతరం కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఎలాంటి లాభాలు లభించలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు స్పందిస్తూ, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలోనే అభివృద్ధి కొనసాగిందని, తద్వారా వచ్చే ఉపఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి మళ్లీ ఓటు వేయాలని తాము సంకల్పించామని తెలిపారు.

## మాత శిశు హాస్పిటల్ ను సందర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,నవంబర్ 03,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని మాత శిశు హాస్పిటల్ ను, ఆక్సిజన్ ప్లాంట్ ను సందర్శించి అందుబాటులో ఉన్న పడకలు,ఆక్సీజన్, డ్రగ్స్ స్టాఫ్ హాజరు రిజిస్టర్ పరిశీలించి సంబంధిత వివరాలు తెలుసుకొని వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఆసుపత్రిలో మందులు పూర్తి వివరాలు,కొత్త ఆక్సీజన్ ప్లాంట్





ఏర్పాటు చేయటం జరిగింది అని ఆక్సిజన్ ఉపయోగించడం డ్రగ్స్ విషయం లో కొంత నిధులు అవసరం ఎమ్మెల్యే దృష్టికి రాగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో మాట్లాడడం జరిగింది స్పందించిన మంత్రి విషయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు కృషి చేస్తానని అన్నారు.హాస్పిటల్ స్టాఫ్ హాజరు రిజిస్టర్ పరిశీలించి ఆసుపత్రిని తనిఖీ చేశారు.మాతా శిశు ఆసుపత్రిలో చుట్టూ పక్కన 4 జిల్లాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తుంది అని ఆసుపత్రిని విస్తరించే విధంగా 200 కోట్ల తో 230 పడకల ఆసుపత్రి రావడం జరిగింది అని టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయిందని అధికారులు తెలిపారని ఎమ్మెల్యే అన్నారు.క్రిటికల్ కేర్ యూనిట్ కూడా పూర్తి అయింది అని త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సునీల్, సూపరిండెంట్ కృష్ణమూర్తి డా. సుమన్ మోహన్ రావు డా.గీతిక,డా.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికలు..

మెట్ పల్లి, నవంబర్ 3,ప్రజా జ్యోతి :
పట్టణంలోని పెద్దమ్మ ఆలయం వద్ద తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న ఆదేశాలతో రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి ఆకుల హన్మాండ్లు ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు నిర్వహించారు.ఈ సందర్భంగా హన్మాండ్లు మాట్లాడుతూ... తెలంగాణ రాజ్యాధికార పార్టీని



బలోపేతం చేసే దిశలో భాగంగా నియోజకవర్గ,మండలాల,గ్రామాల ప్రాతిప దికన కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అశేష జనవాహిని తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నినదించిన బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలతో కలుపుకొని రాజ్యాధికారం సాధించే దిశా నిర్దేశం చేసిన మల్లన్నతో నడవడానికి ముందుకోస్తున్నాం దుకు సంతోషం వ్యక్తం చేశారు.పెద్దమ్మ తల్లి సాక్షిగా పార్టీలో చేరి సేవలు అందించడానికి ముందుకొస్తున్నందుకు ధన్యవాదాలు చెప్పారు. నియోజక వర్గ రైతు విభాగ అధ్యక్షులుగా ఆకుల అంజయ్య, పట్టణ యూత్ విభాగం అధ్యక్షులుగా మారంపెల్లి మధులను నియమిస్తున్నట్లు ఆకుల హన్మాండ్లు తెలిపారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ.. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్నకు, రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ ఆకుల హన్మాండ్లుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నమని పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని, తీన్మార్ మల్లన్నను ముఖ్యమంత్రిగా చూడడమే తమ ధ్యేయంగా పార్టీలో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు జోరిగే రజిత శ్రీనివాస్,మైనారిటీ మండల అధ్యక్షులు అహ్మద్ పాషా, లోలపు సురేష్,గడ్డమీది భూమయ్య, కోలా కృష్ణంరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి.

### వినతులు స్వీకరించిన మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి..

జగిత్యాల ప్రతినిధి, నవంబర్3,ప్రజాజ్యోతి..
ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను మెట్ పల్లి, కోరుట్ల ఆర్డిఓ లు అదేశించారు. ఈ సందర్భంగా కోరుట్ల మెట్పల్లి ఆర్డీవో లు మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ





జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలువి న్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపైసానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి, పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులనుఆదేశించారు.కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 46 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలనిసూచించారుఈ కార్యక్రమంల జిల్లా అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నాకు న్యాయం చేయండి... నా స్థలం లో నిర్మాణాలు తొలగించండి..

### బాధితుడు యేలేటి నర్సయ్య

కోరుట్ల నవంబర్ 03 ప్రజాజ్యోతి
నా పేరున రిజిస్టర్ అయిన స్థలం ప్రతి ఏడాది పన్ను కడుతున్న భూమి,ఇంటి నిర్మాణానికి అనుమతులు పొంది ప్రభుత్వానికి అనుమతుల నిమిత్తం రుసుము చెల్లించిన భూమిలో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా నిర్మాణం చేపట్టారు.సమాచార హక్కు చట్టంలో వారి నిర్మాణానికి గల ఆధారాలు కావాలని అడిగితే ఎలాంటి ఆధారాలు లేవని పురపాలక శాఖ సమాధానం ఇచ్చారు.విచారణ చేయాలని కలెక్టర్ ఆదేశించిన తప్పు తమ వైపు ఉంది కాబట్టి విచారణ చేపట్టడం లేదు,జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చిన కోరుట్ల ఆర్డీఓ,మున్సిపల్ కమీషనర్ పట్టించుకోవట్లేదు అంటూ యేలేటి నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. అతనొక సామాన్యమైన వ్యక్తి కష్టపడి పైసా పైసా పోగు చేసుకుని స్థలాన్ని కొనుగోలు చేసుకున్నాడు అతని పేరు మీద రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయి.ఇంటి నిర్మాణముకు సంబంధించిన అనుమతులు ఉన్నాయి. యేలేటి నర్సయ్య అనే విశ్రాంత ఉద్యోగి పట్టణంలో ని 105,106 సర్వే నెంబర్ లో 300చదరపు గజాలా స్థలాన్ని పట్టాదారుతో దస్తవేజ్ నెంబర్ 366 /2018 ..100గజాలు, దస్తవేజ్ నెంబర్ 6095/2019 లో 200 గజాలు రిజిస్ట్రేషన్ చేయించుకుని ఇంటి నిర్మాణానికిఅనుమతులుపొంది ఎల్ అర్ ఎస్ నిబంధనల ప్రకారం పురపాలక సంఘానికి స్థలాన్ని కూడా ఇచ్చానని, ఆ రెసిప్ట్ కూడా ఉందని కబ్జా మోకా పై ఉన్నా గాని స్థలం ఖాళీగా ఉందని కొందరు పెన్షనర్ సంగం



పేరిట ఎలాంటి డాక్యుమెంట్ లేకుండా రేకుల షెడ్ నిర్మించి నా స్థలాన్ని కబ్జా చేశారని, ఇట్టి స్థలంలో నిర్మాణాన్ని తొలగించాలని కోర్టులో కేసు దాఖలు చేశారు.ఆ కేసు విషయంలో హైకోర్టు కూడా నిర్మాణాన్ని తొలగించాలని అర్డరూ కూడా ఇచ్చిందని నర్సయ్య తెలిపారు.ఈ అక్రమ నిర్మాణాన్ని తొలగించాలనే హైకోర్టు ఆర్డరు ను మున్సిపల్ కమిషనర్ కు ఆర్డీఓ కు సమర్పించిన ఎలాంటి స్పందన లేదని నర్సయ్య వాపోయారు. విషయం మున్సిపల్ కమీషనర్ ను ఆర్డీఓ ను పలుసార్లు కలిసి విన్నవించుకున్న తమకు న్యాయం జరగటం లేదని నర్సయ్య అసహనం వ్యక్తం చేశారు. ఏదీ ఏమైనా అమాయకుల ఖాళీ స్థలం కనపడితే కబ్జా లు జరుగుతున్న అధికారులు స్పందించకపోవడం జిల్లా పాలనాధికారి ఆదేశాలను సైతం బేఖాతర్ చేయడం ఈ అధికారులకె చెల్లుతుంది.ఇప్పటికైనా ఎలాంటి ఎంఓసి లేకుండా,హైకోర్టులో కేసు నడుస్తున్న పట్టదారుకు తెల్వకుండా నిర్మాణాలు చేపడ్తున్న ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారుల పై చర్యలు తీసుకోవాలని నర్సయ్య అధికారులను వేడుకుంటున్నారు.

## అపన హస్తం కోసం నిరుపేద కుటుంబం ఎదురుచూపులు

### నా కొడుకుకు ప్రాణ దీక్ష పెట్టండి.

### విగ్నేష్ తల్లి ఆవేదన.

ముస్తాబాద్: నవంబర్ 3 (ప్రజా జ్యోతి )
ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గడప మాధవిబాలకృష్ణ దంపతులకు ఒక కొడుకు ఒక కూతురు కలరు. వారి కుమారుడు విగ్నేష్, మహర్షి స్కూల్ లో 6 వ తరగతి. చదువుతున్నాడు.విగ్నేష్ కు అనారోగ్య పరిస్థితి వల్ల రెండవసారి లివర్ ఆపరేషన్ ముస్తాబాద్ లోని పీపుల్స్ ఆసుపత్రిలో బుధవారం రాత్రి వైద్యం జరగగా ఈ కుటుంబం వద్ద డబ్బులు లేకపోవడంతో ఆర్థిక సహాయం కోసం తల్లి మాధవి దాతల కోసం ఎదురుచూస్తున్నారు, ఈ దంపతులకు తల్లి,తండ్రి లేరు. బాలకృష్ణ దంపతులు నిరుపేద కుటుంబానికి



చెందినవారు. రెక్కాడితే డొక్కాడని కుటుంబం వీరిది. వీరికి ఉండడానికి ఇల్లు కూడా లేదు. ఈ క్రమంలో కొడుకు విగ్నేష్ కు 3 సంవత్సరాల వయసులో లివర్ వ్యాధి సోకింది. అప్పుడు వైద్యం కోసం, లివర్ సర్జరీ కోసం దాదాపు 8 లక్షల వరకు అప్పులు చేసి సర్జరీ చేయించారు. మళ్లీ కొన్ని నెలల నుండి విగ్నేష్ అనారోగ్యానికి గురికాగా మళ్లీ వైద్యులు లివర్ ఆపరేషన్ చేయాలని సూచించారు. ఆపరేషన్ కు 3 లక్షల పైన ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు సర్జరీకి తెచ్చిన అప్పులే ఇంకా 5 లక్షలు ఉందని మాధవి రోదిస్తూ తెలిపింది. విగ్నేష్ కు మళ్ళీ లివర్ వ్యాధి సోకడంతో వైద్య ఖర్చు లేక ఈ దంపతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ కొడుకు ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించాలని దాతలను ఈ దంపతులు వేడుకుంటున్నారు. మాధవి సెల్ ఫోన్ పే 9133934308 నెంబర్ కు నేరుగా దాతలు సహాయం అందించాలని కోరుచున్నారు

## దివ్యాంగ విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ వితరణ

జమ్మికుంట, నవంబర్03 ( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ లోని సాయి మానసిక దివ్యాంగ పాఠశాల విద్యార్థులకు సైదాపూర్ మండలంకు చెందిన పోలుసాని రవీందర్ రావు దంపతులు సోమవారం స్కూల్ యూనిఫామ్స్ వితరణ చేశారు. తన కుమారుని జన్మదినం సందర్భంగా సాయి ఆశ్రమంలోని 30 మంది మానసిక దివ్యాంగ విద్యార్థులకు 35 వేల రూపాయల విలువ గల స్కూల్ యూనిఫార్మ్స్ రెండు జతల డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న దివ్యంగ విద్యార్థులందరి సమక్షంలో, అజయ్ రావు జన్మదినం సందర్భంగా కేక్ కట్




చేసి,పండ్లు స్వీట్స్ పంపిణీ చేసి విద్యార్థులందరికీ ఒక పూట భోజన వితరణ చేశారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బందారి రాజు, స్పెషల్ టీచర్స్ బుర్కపల్లి కోమలత,ఇల్లందుల రమ, కొత్తూరి మానస,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి హరీష్ రావు కుటుంబ సభ్యులను పరామర్శ

### నివాళులర్పించిన కుర్ర సావిత్రి

ముస్తాబాద్: నవంబర్ 3 ( ప్రజా జ్యోతి )
ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి పలువవు రు మహిళలు, మాజీ మంత్రి పార్టీ సీనియర్ నేత తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు స్వర్గస్థులవగా వారి స్వగృహనికి ఇంతకీ వెళ్లి సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడుని ప్రార్థించారు, ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు కుర్ర సావిత్రి,శ్రీమతి,అనిత రెడ్డి, షేకర భేగాం,నిర్మల శర్మ, సంగీత, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలి

### ఇంటర్ నోడల్ ఆఫీసర్ కల్పన

మంథని, నవంబర్ 03 (ప్రజాజ్యోతి):
ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధనకు అధ్యాపకులు, విద్యార్థులు సమిష్టిగా కృషి చేయాలని పెద్దపెల్లి జిల్లా నోడల్ ఆఫీసర్ కల్పన సూచించారు. సోమవారం మంథని పట్టణంలోని బాలుర, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఫలితాలపై చర్చించారు. త్వరగా సిలబస్ పూర్తి చేసి రివిజన్ కు ఎక్కువ సమయం కేటాయించాలన్నారు. వార్షిక పరీక్షల టైం టేబుల్ విడుదలైన నేపథ్యంలో పరీక్షల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ముఖ గుర్తింపు ద్వారా హాజరు శాతాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు. కళాశాలకు హాజరు కాకపోతే పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షల్లో విజయం సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు ఈ సమయం ఎంతో కీలకంగా ఉంటుందని, సద్వినియోగం చేసుకుంటే ఉత్తమ ఫలితాలు



సాధించవచ్చన్నారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించిన అనంతరం రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బండ సమ్మయ్య. . విద్య బోధన చేసిన తీరు. మరువలేనిది.

### మండల విద్యాధికారి సిరిమల మహేష్.

కాల్వ శ్రీరాంపూర్ .నవంబర్ 3(ప్రజా జ్యోతి)
బండ సమ్మయ్య ఉపాధ్యాయుడిగా. విద్యా బోధన చేసిన తీరు. వెలకట్టలేనివని. మండల విద్యాధికారి. సిరిమల్ల మహేష్. కొనియాడారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల. సోమవారం రోజున. పదవి విరమణ సన్మాన సభ. కార్యక్రమాన్ని. ఉపాధ్యాయ బృందం. ఘనంగా నిర్వహించారు. దంపతులను. శాలువా. పూలమాలలతో ఘనంగా సత్కరించి. ఆయన విద్య బోధన చేసిన తీరును. పలువురు కొనియాడారు. విద్యార్థులు .చేసిన పలు సాంస్కృతిక .కార్యక్రమాలు సూపర్లను ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు సునీత. లక్ష్మారెడ్డి. ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు సత్వర న్యాయం జరిగెల చూడాలి..

### గ్రీవెన్స్ డే లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్...

జగిత్యాల ప్రతినిధి, నవంబర్3 ప్రజాజ్యోతి.
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీదారులతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడారు, ఈ



సందర్భంగా అర్జీదారుల సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి, ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపించాలని అధికారులు కు సూచించారు..

## ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో108' డ్రైవర్లకు ఉత్తమ అవార్డులు

### అత్యవసర వైద్య సేవలు గా గుర్తింపు

### అవార్డు అందుకుంటున్న కిషన్, వెంకటేశ్

ముస్తాబాద్: నవంబర్ 3( ప్రజా జ్యోతి )
ముస్తాబాద్ మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందించే అత్యవసర వైద్య సేవలు ఉపయోగపడే108 అంబులెన్స్ పైలట్లకు అవార్డులు వరించాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా డీఎంహెచ్వో రజిత చేతుల మీదుగా



ముస్తాబాద్ 108 పైలట్లు కిషన్, వెంకటేశ్ ఆదివారం ఉత్తమ డ్రైవర్లుగా అవార్డులు అందుకున్నారు. 108 అంబులెన్స్ లో ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తున్న వీరు వందలాది మంది ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర వహించారు. ఎంతో మంది క్షత గాత్రులను ఆసుపత్రులకు తరలించి 'ప్రాణాలు నిలిపారని డీఎంహెచ్వో ఎస్ రజిత కొనియాడారు.108 జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ జనార్ధన్ తదితరులు అభినందించారు. అవార్డు అందుకున్న వారు మేడంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

## నిలిచిపోయిన ధాన్యం ను సేకరించాలి

### రోడ్డెక్కిన ఆవునూర్ రైతులు

ముస్తాబాద్: నవంబర్ 3 ( ప్రజా జ్యోతి )
ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆవునూర్ గ్రామంలో రైతులు రోడ్డపైన ధర్నా నిర్వహించారు ఐకెపి సెంటర్ లో ఇప్పటికే రెండు లారీలు నిండి ఉండగా ఏ రైస్ మిల్ కూడా ధాన్యం దించుకోకపోవడం, లేదని ప్రభుత్వ



నిర్లక్ష్యం అని తెలిపారు, సరిగా అలర్ట్మెంట్ లేదన్నారు అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోవడం, ప్రభుత్వం అసమర్ధత అని రైతులు అన్నారు సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం ఒకవైపు అకాల వర్షాల వల్ల రైతులు ఐకెపి సెంటర్ లలో హరిగోసలు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు,ప్రభుత్వం దిగి వచ్చి ధాన్యం వెంటనే సేకరించి కొనుగోలు ప్రారంభించాలని కోరారు, ఇలా చేయని యెడల ధన్నా రాస్తారోక ఎక్కువ చేయడానికి వెనుకాడబోమని రైతులు తెలిపారు, రైతులకు మద్దతుగా బిజెపి నాయకులు మాట్లాడుతూ వారికే వెన్నెంట ఉంటూ రైతు సమస్యలను కోసం ప్రభుత్వంతో పోరాడుతామని.ధాన్యం కొనుగోలు పూర్తి చేసేదాకా విడిచిపెట్టబోమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు బిజెపి నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్త తీసుకోవాలి..

### ఏఎంసి చైర్మన్ తలారి రాణి నర్సింలు

ముస్తాబాద్: నవంబర్ 3 ( ప్రజా జ్యోతి )
ముస్తాబాద్ మండల కేంద్రంలో సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు ఆధ్వర్యంలో ఐకెపిలో కొనుగోలు కేంద్రాలలో ఉన్న సమస్యలను పరిశీలన చేశారు ఐకెపి నిర్వాహకులు సమస్యలు దృష్టికి



తీసుకురావడం జరగగా వెంటనే సమస్యను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి చర్యలు తీసుకుంటామని అన్నారు,అన్లోడింగ్ సమస్య మిల్లర్ల సమస్యలు తెలుపగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అలాట్మెంట్ చేసిన మిల్లు యజమానులతో మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రైతులు నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మిల్లర్లను ఆదేశించారు

## ఐఎన్టీయూసీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు

### సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్

సత్తుపల్లి నవంబర్03(ప్రజా జ్యోతి)
సింగరేణి సత్తుపల్లి ఉద్యోగులు ఎదురుచూస్తు న్నటువంటి సత్తుపల్లి ఏరియా ఏర్పాటు జి.ఎం నియామకనికి సహకరించినందుకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి,కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ, ఐఎన్టియుసి నాయకులు బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్



మాట్లాడుతూ సింగరేణి సంస్థ సత్తుపల్లిలో 2005 లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించారని, తెలియజేస్తూ సింగరేణిలోనే అత్యధికంగా సత్తుపల్లి నుండి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం కోసం సింగరేణి సంస్థ సత్తుపల్లి ఏరియా ఏర్పాటు,జి.ఎం నియామకానికి ఉత్తర్వులు జారీచేసిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సత్తుపల్లి ఏరియా ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ , ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, రీజినల్ సెక్రటరీ ఆల్బర్ట్ లకు కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి ఐఎన్టియుసి నాయకులు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ ,మల్లారపు కొమరయ్య,రామారావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ ఓసి, బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసీ, నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి, నాయకులు కోటి, ఐ వి రెడ్డి, మురళి, రాము,వెంకటస్వామి, సతీష్ ,శ్రీకాంత్ ,రాంబాబు, రాజేందర్,గోపి, శ్రీధర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.
నిర్విరామ సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### 8 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన సిబ్బందికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అక్టోబర్ నెలలో పదవీ విరమణ పొందిన 8 మంది సిబ్బంది కోసం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు పాల్గొన్నారు.వైద్యారోగ్య శాఖ పరిధిలో సి.హెచ్.ఓ. గా పని చేస్తున్న బి. అన్నమ్మ, వైరా ఎంపిహెచ్ఈఓ గా పనిచేస్తున్న జే. జాన్సన్, కుక్ గా పని చేసిన వి. ఉమాదేవి, ప్లానింగ్ శాఖలోని ఎస్ఓ గోపాల్, జెడ్పీపి ఖమ్మంలో కార్యాలయ సబార్డినేట్ బుచ్చయ్య, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ అభిమన్యుడు పదవి విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ



సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ పదవీ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన సిబ్బందిని సన్మానించడం మన బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.అనంతరం పదవీ విరమణ పొందిన ఎస్ఓ గోపాల్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎస్ఓ గా పదవి విరమణ పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.వైరా ఎంపిహెచ్ఈఓ గా పదవీ విరమణ పొందుతున్న జే.జాన్సన్ మాట్లాడుతూ
అధిక సమయం గిరిజన ప్రాంతాలలో, 13 సంవత్సరాల పాటు ఖమ్మం జిల్లాలో విధులు నిర్వహించామని తెలిపారు.అనంతరం అదనపు కలెక్టర్ లు పదవీ విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి మైల్ రాయిని ఢీకొన్న కారు.

### దంపతులకు గాయాలు.
### పూర్తిగా ధ్వంసం అయిన కారు..

జూలూరుపాడు నవంబర్ 3 ప్రజాశక్తి
జూలూరుపాడు మండల పరిధిలోని పడమట నర్సపురం గ్రామం వద్ద ఖమ్మం కొత్తగూడెం ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.
ఖమ్మం పట్టణానికి చెందిన అజిత్ కుమార్ వరలక్షి దంపతులు దైవ దర్శనానికి భద్రాచలంలోని రామాలయానికి కారులో వెళుతున్నారు.
ఈ క్రమంలో జూలూరుపాడు మండల పడమటనర్సాపురం గ్రామం వద్ద ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టెక్ చేసే క్రమంలో ఎదురుగా మరో



వాహనం రావడంతో దానిని తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న మైలురాయిని ఢీకొని, అనంతరం విద్యుత్ స్తంభాన్ని ఢీ కొని కారు ఆగిపోయింది. విద్యుత్ స్తంభం పాక్షికంగా దెబ్బతినడంతో పెద్ద ప్రమాదమే తప్పినట్లు అయింది. ఈ ప్రమాదంలో దంపతులు ఇరువురికి స్వల్ప గాయాలు కాగా కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం అయింది.
విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు..

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ
### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్లు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.కొణిజెర్ల మండలానికి చెందిన నారీ మహిళా సేవా సంఘం సభ్యులు తమకు స్వయం ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధికి అధికారికి రాస్తూ తగుచర్యలు చేపట్టాలని సూచించారు.ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామానికి చెందిన వాకర్స్ సాగర్ కాల్వ పక్కన ఉన్న రహదారి వద్ద ప్రజలు బహిరంగ మలవిసర్జన చేస్తున్నారని, దీనిని నివారించి అక్కడ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రూరల్ ఎంపీడీవో కు రాస్తూ ఓడిఎఫ్ స్టేటస్ చెక్ చేసి అక్కడ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.తిరుమలాయపాలేం మండలం జింకల గూడెం గ్రామానికి చెందిన షేక్ ఇమామ్ సాబ్ 1979 లో ప్రభుత్వం అసైన్మెంట్ భూమి సర్వే నెంబర్ 262 నందు రెండు ఎకరాల ఇరవై గుంటల భూమి ఇచ్చారని, నేటి వరకు ఆ భూమి చూపించ లేదని తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ పరిశీలించి నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.సింగరేణి మండలానికి చెందిన కె. సురేష్ తమ ఇంటి స్థలాన్ని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేసుకుంటున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డీ.ఎల్.ఎస్.ఏ. కార్యదర్శికి రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.పెనుబల్లి మండల కేంద్రం బిసి కాలానికి చెందిన జి. కళావతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 1998 నుంచి స్వీపర్ గా పని చేస్తున్నానని, తనకు మే నెలలో 9500 జీతం వచ్చిందని, జూన్ నెల నుంచి తనతో వెట్టి చాకిరి చేయించుకుని 3000 ఇస్తామని పంచాయతీ కార్యదర్శి బెదిరిస్తున్నారని, తనకు పూర్తి జీతం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ పెనుబల్లికి రాస్తూ విచారణ చేసి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ప్రతి పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందేలా చర్యలు తీసుకోవాలి
- విద్యాశాఖపై సమీక్షించిన అదనపు కలెక్టర్లు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం విద్యా శాఖపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఉన్న విద్యా సంస్థలను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, ఈ ప్రక్రియ నవంబర్ 7 నాటికి పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసి పరిశుభ్రత పాటించేలా చూడాలని అన్నారు. ప్రతి మండల పరిధిలో చెత్త, నిరుపయోగంగా ఉండే వస్తువుల డిస్పోజ్ సజావుగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.విద్యా శాఖ ప్రమాణాలలో ఖమ్మం జిల్లా బాగా రాణిస్తుందని,



పోషణ లోపం వివరాల నమోదులో కొంత వెనుకబడి ఉందని దీనిని కూడా అధిగమించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరం మేరకు కిచెన్ షెడ్డు నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు నవంబర్ 7 నాటికి అందించాలని డిఆర్డిఏ ను అదనపు కలెక్టర్ ఆదేశించారు.ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు, అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అన్నారు. ఆర్.బి.ఎస్.కే. ద్వారా పిల్లలకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలకు ఎల్.పి.జి. గ్యాస్ కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి మండల పరిధిలో 5 శాతం ప్రభుత్వ విద్యా సంస్థల్లో అందించే భోజనం నాణ్యతను పరిశీలించి నవంబర్ చివరి వరకు రిపోర్ట్ అందించాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరైనప్పటికే 17 పనులు ఇంకా ఫీల్డ్ లెవల్ లో ప్రారంభం కాకపోవడానికి కారణాలను తెలుసుకొన్నారు.విద్యుత్ సరఫరా లేని 3 పాఠశాలలకు విద్యుత్ కనెక్షన్లు, 2 పాఠశాలలకు త్రాగునీటి సరఫరా, 7 పాఠశాలలకు గర్ల్స్ టాయిలెట్స్ , 76 బాయ్స్ టాయిలెట్స్ నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ ,డిప్యూటీ సీఈఓ నాగ పద్మజ, జ్యోతి బా పూలే ఆర్ సి ఓ, బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, డి.టి.డబ్ల్యు.ఓ. విజయలక్ష్మి , వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండలంలో పాఠశాలలపై అదనపు కలెక్టర్ సమీక్ష.

- విద్యార్థుల హాజరు శాతం పెంచాలని సూచనలు.
- మంజూరైన టాయిలెట్లు వినియోగం లోకి తేవాలని ఆదేశం.
- పాఠశాలల్లో గడ్డి,పిచ్చిమొక్కలు తొలగించాలన్న ఆదేశం.
- స్క్రాప్ వస్తువులను మున్సిపాలిటీ ద్వారా తరలించాలని సూచన.
- సైన్స్ ల్యాబ్ పరికరాలు విద్యార్థుల వినియోగంలో ఉండాలన్న ఆదేశం.
- శిథిల భవనాల్లో వంట పనులు నిలిపివేయాలని ఆదేశం.
- డైనింగ్ హాల్ వినియోగంలోకి తేవాలని సూచన.
- కిచెన్ షెడ్ అసంపూర్తి పనులపై వివరాలు కోరిన అధికారులు.
- పాఠశాలల్లో ఔషధ మొక్కలు,సాధారణ మొక్కలు నాటాలని సూచనలు.

పాల్వంచ(రూరల్),నవంబర్ 03(ప్రజా జ్యోతి):
పాల్వంచ మండలంలోని పలు పాఠశాలలను సోమవారం అదనపు కలెక్టర్ పరిశీలించారు.పర్యటనలో పాఠశాలల విద్యార్థుల హాజరు,భౌతిక సదుపాయాలు,పరిశుభ్రత,వంటశాల పరిస్థితులను సమీక్షించారు.
జడ్పీహెచ్ఎస్ కరకవాగు:



110 మంది విద్యార్థులకు గాను 69 మంది మాత్రమే హాజరయ్యారు. విద్యార్థుల హాజరు శాతం 100% సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.మామ్ బీ కింద మంజూరైన టాయిలెట్లు వినియోగంలోకి రాలేదని గుర్తించి,వెంటనే ఉపయోగంలోకి తేవాలని ఆదేశించారు. స్క్రాప్ పాత పుస్తకాలు,ఫర్నిచర్, అట్టపెట్టెలను మున్సిపాలిటీ ద్వారా తరలించాలని సూచించారు. సైన్స్ ల్యాబ్లో పరికరాలు విద్యార్థుల వినియోగంలో ఉండేలా చూడాలని సూచించారు.పాఠశాల ఆవరణలో పెరిగిన గడ్డి,పిచ్చిమొక్కలను స్థానిక మున్సిపాలిటీ ద్వారా శుభ్రం చేయాలని ఆదేశించారు.
డాబా పై ఉన్న చెత్త,ఆకులు తొలగించాలని తెలిపారు.
సాధారణ,ఔషధ మొక్కలు పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జడ్పీహెచ్ఎస్ యానంబైలు:
శిథిలావస్థలో ఉన్న తరగతి గదులు,చిన్న రూమ్లో వంట జరుగుతుండటాన్ని గమనించారు. ప్రమాదకరమైన ఆ భవనాలను తొలగించేందుకు ప్రపోజల్ సమర్పించాలని సూచించారు. వంట పనులు సురక్షితమైన ప్రదేశంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో ఉన్న గడ్డి, రాళ్లు,పిచ్చిమొక్కలను పంచాయతీ ద్వారా శుభ్రం చేయాలని సూచించారు.వినియోగంలో లేని నాలుగు మరుగుదొడ్లను సక్రమంగా ఉపయోగంలోకి తేవాలని చెప్పారు. డాబా పై చెత్త,ఆకులు తొలగించాలన్నారు. నిర్మాణం పూర్తయిన డైనింగ్ హాల్ వృథాగా ఉండకుండా,మధ్యాహ్న భోజన కార్యక్రమం అక్కడ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అసంపూర్తిగా ఉన్న కిచెన్ షెడ్



పనులపై వివరాలు జిల్లా కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు.ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఒకేసారి సెలవులో ఉండడంపై వివరాలు కోరారు.పాఠశాలలో సాధారణ,ఔషధ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి,సీఎంఓ ఎస్.కె. సైదులు,ఏపీఓ పోరండ్ల రంగా, హెడ్మాస్టర్లు పూర్ణచంద్రరావు, ప్రకాష్ రావు,గ్రామపంచాయతీ కార్యదర్శులు దేవ్ సింగ్,హన్న తదితరులు పాల్గొన్నారు.

## తెరుచుకోని HPగ్యాస్ ఆఫీస్.

### వినియోగదారులు ఇక్కట్లు .

జూలూరుపాడు నవంబర్3 ప్రజా జ్యోతి.
జూలూరుపాడు మండల కేంద్రంలో ఉన్న HP గ్యాస్ ఆఫీస్ తాళాలు వేసి ఉండడంతో గ్యాస్ వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. గతంలో గ్యాస్ ఆఫీసులో పనిచేసిన వ్యక్తి మృతి చెందడంతో అప్పటినుంచి HP గ్యాస్ ఆఫీస్ మూసివేసి ఉంటుంది అయితే సంబంధించిన యజమానీ, లీజ్ అగ్రిమెంట్ దారులకు అంతర్గతంగా విభేదాలు ఉన్నట్లు చెబుతున్నారు అందువల్లనే ఆఫీస్ తెరుచుకోవడం లేదని కొందరు స్థానికులు చెబుతున్నారు ఏది ఏమైనా త్వరగా హెచ్.పీ గ్యాస్ ఆఫీస్ ను తెరచి వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరుతున్నారు అయితే గతంలో కొత్తగూడెం నుంచి గ్యాస్ రావడం వినియోగదారులకు ఇబ్బందులు పడటం జరుగుతుంది ఈ క్రమంలో మండల కేంద్రానికి హెచ్.పీ గ్యాస్ అందుబాటులోకి తేవడం వల్ల వినియోగదారులు ఊరట చెందారు ఈ క్రమంలో మళ్లీ HP గ్యాస్ ఆఫీస్ మూసి వేయడంతో వినియోగదారులు ఇక్కట్లు యధావిధి గానే ఉన్నాయి. ఇప్పటికైనా సివిల్ సప్లై అధికారులు జోక్యం చేసుకొని గ్యాస్ వినియోగదారులు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరుతున్నారు




## నలబై రెండు శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి.

– బీసీల ఆగ్రహానికి గురికావద్దు.
– అందరూ అనుకూలమే.. అడ్డుపడేది ఎవరు.?
– బీసీలపై కపట ప్రేమ చూపితే ఖబడ్దార్

భద్రాచలం టౌన్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లను నలబై రెండు శాతానికి పెంచే విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించి అమలు చేసే విధంగా కృషి చేయాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందించిన తర్వాత పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో సగభాగం ఉన్న బీసీల పట్ల వివక్షత చూపించడం సరికాదని, జనాభా నిష్పత్తి ప్రకారం ఎవరి వాటా వారికి దక్కే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లతో ఎస్సీ, ఎస్టీ ప్రజలు కొంతమేరకు రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారని, అత్యధిక ప్రజలు గలిగిన బిసి సామాజిక వర్గంకు తమ జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం వలన సమానత్వం సాధించలేకపోతున్నారని, విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ల విషయంలో బీసీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అమలుకై శాసనసభలో బిల్లు ఆమోదించి గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత ఈ బిల్లు కేంద్ర ప్రభుత్వానికి పంపి ఏడు నెలలు కావస్తున్న తొమ్మిదవ షెడ్యూల్ లో ఈ బిల్లు చేర్చి న్యాయపరమైన రిజర్వేషన్లు ఇచ్చేందుకు ఎందుకు వెనకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లను తక్షణమే కేంద్ర ప్రభుత్వం తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నలబై రెండు శాతం రిజర్వేషన్లు అమలులో ఉప వర్గీకరణ చేసి అట్టడుగు వర్గ బిసి పేద ప్రజలకు కూడా సమన్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. ఏ ప్రభుత్వమైన ఏర్పాటు కావడానికి బీసీ ప్రజల ఓట్లు చాలా కీలకమని వీరిని ఓటు బ్యాంకుగా వినియోగించుకుంటున్నారే తప్ప ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో అన్యాయానికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకువెళ్లి అమలు చేయించే బాధ్యత తెలంగాణ ప్రభుత్వం తీసుకోవాలన్నారు. అన్ని పార్టీలు బీసీ సమాజం పట్ల చిత్తశుద్ధితో నలబై రెండు శాతం రిజర్వేషన్ల అమలుకు ముక్తకంఠంతో ఇవ్వాలని చెబుతుంటే మరి కోర్టుల చుట్టూ కేసులు పెడుతూ ఎందుకు అడ్డుపడుతున్నారో ప్రభుత్వ పెద్దలే ఆలోచించుకోవాలన్నారు. భవిష్యత్తులో బీసీ ప్రజలను మోసం చేస్తే ప్రభుత్వాలు కూడా కూలిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. తక్షణమే కాంగ్రెస్, బిజెపి పార్టీలు నలబై రెండు శాతం రిజర్వేషన్ల పట్ల ద్వంద వైఖరి వహించకుండా అమలు కోసం చిత్తశుద్ధితో పార్లమెంట్ లో బిల్ పాస్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## విద్యార్థుల సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి పత్రం

- విద్యార్థులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం ఎస్ఎఫ్ఐ

భద్రాచలం టౌన్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి)
ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ విద్యార్థుల సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ఆరేళ్ల కాలం నుండి రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నా



రని అన్నారు. 2023–2024 విద్యా సంవత్సరం 2100కోట్లు గాను 2024–2025 సంవత్సరం గాను 2100 కోట్లు 2025–2026 విద్య సంవత్సరం 6,300 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన దగ్గర నుండి విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులు,
అలాగే గత ప్రభుత్వం హయాంలో 4100 కోట్లు బకాయిలు ఉన్నవి మొత్తం బకాయిలు 10,500 కోట్లు ఉన్నవి.300 కోట్లు దసరాకి 900 కోట్లు దీపావళికి 300 కోట్లు నవంబర్ నెలలో ఇస్తామని అని,మొత్తం 1200 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు అని,300 కోట్ల చెల్లించారు మిగతా బకాయలు చెల్లించలేదు ఫలితంగా విద్యార్థులే ఫీజులు చెల్లించుకుంటున్నారు అని అన్నారు.ప్రభుత్వం కళాశాలలో హాస్టల్స్ ఫీజులు కూడా వారే చెల్లిస్తున్నారు ఇంకోపక్క ప్రైవేటు యాజమాన్యాలు కూడా వారు ఇబ్బందులు రీత్యా సమ్మెలోకి వెళ్తున్నారు. కావున ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ పోరాటాలకు ఉద్యమాలకు సిద్ధపడతామని హెచ్చరిస్తున్నారు.
రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి అని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దని విద్యార్థుల బాగోగులు చూసుకోవాల్సిన ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకోవట్లేదని అన్నారు.
ఈ కార్యక్రమంలో సాత్విక్, విజయ్ కుమార్, తేజ, వరుణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# డీఈవో అంటే దాచే ఈవోనా.?

- బంధుప్రీతి బాటలో
- న్యాయానికి తాళం వేస్తున్న
- విద్యా శాఖ అధికారులు!
- సమాచారం అడిగితే
- ఇవ్వలేమని డీఈఓ నిర్లక్ష్యపు
- సమాధానం!
- అర్హత ఉండి ప్రమోషన్
- పొంద లేకుపోతున్న
- ఉపాధ్యాయుడు

**మహబూబ్ నగర్ నవంబర్ 03 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

**మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్ ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు మహ్మద్ అబ్దుల్ కలీమ్ తన కష్టానికి, అర్హతకు తగ్గ ప్రమోషన్ రావాలంటే ఏమవుతుందో తెలుసా? అధికార భవనం గేటు దాటేలోపే "బంధుప్రీతి" అనే పెద్ద తలుపు మూసుకుపోతుందట!డీఈవో కార్యాలయ టేబుల్‌పై ఫైల్స్ కదలాలంటే ఇప్పుడు "బంధు పాస్" తప్పనిసరి అట.ఎవరి బంధువు అయితే వారే ఫాస్ట్ ట్రాక్, మిగతావారికి "వెయిటింగ్ లిస్ట్"!ఇది విద్యా శాఖనా లేక సంబంధాల సెంటరా అని ఉపాధ్యాయుల వర్గంలో చర్చ మొదలైంది.**

వివరాల్లోకి వెలితే మహ్మద్ అబ్దుల్ కలీం 1989లో స్పెషల్ డిఎస్సీ ద్వారా ఎంపిక అయ్యారు. 1991లో రెగ్యులర్ టీచర్ గా అపాయింట్ అయ్యారు ఆ తర్వాత పలు పాఠశాలలో పని చేస్తూ 2024లొ ప్రమోషన్ లభించింది. కాని వ్యక్తిగత సమస్యలతో ప్రమోషన్ వద్దని విద్యాశాఖ అధికారులకు లేక ఇచ్చారు. 2025 జూలై , ఆగస్టు మాసంలో ఆయనకు మరో మారు ప్రాదోన్నతి పొందేందుకు అర్హత లభించింది కానీ విద్యాశాఖ లో పనిచేస్తున్న సిబ్బంది ఒకరూ 'మధ్య'లో బంధు ప్రీతితో ఇతని ప్రమోషన్ కోసం అడ్డుతగులుతు న్నారని ఆరోపణల వస్తున్న నేపథ్యంలో కలీమ్ ప్రమోషన్ విషయం వివరణ అడగగా, డీఈవో ప్రవీణ్‌కుమార్ "ఆయనకు గతంలోనే ప్రమోషన్లు ఇచ్చాం" అని విలేకరుల ముందు తప్పు సమాచారం ఇస్తున్నారట.ఎవరికి ప్రమోషన్ రాలేదో వారికే వచ్చిందని చెప్పడం ఇప్పుడు "ప్రమోషన్ లేఖ" కంటే ముఖ్యమైపోయిందా? పైగా, పర్మిషన్ వివరాలు మీడియా అడిగితే "ఇది వ్యక్తిగతం, ఇవ్వలేము" అని సమాధానం తో పాటు సదరు ఉపాధ్యాయునిపై సస్పెన్షన్ వేటు వేయడం తో ఆగకుండా అధికారులను మోసం, తప్పుదోవ పట్టిస్తున్నారని క్రిమినల్ కేసు నమోదు చేస్తామని చెబుతున్నారు. అంటే, ప్రభుత్వ ఉద్యోగం మాత్రం పబ్లిక్ సర్వీస్, కానీ సమాచారం మాత్రం ప్రైవేట్ ప్రాపర్టీ! ఇదేనా సమాచార హక్కు చట్టం 2005 చెబుతున్న పారదర్శకతకు ఎపురి ప్రవీణ్ కుమార్ ఇచ్చిన కొత్త నిర్వచనం? విద్యార్థులకు నిజాయితీ, న్యాయం బోధించే శాఖలో, అధికారులు అబద్ధం, ఆత్మాభిమానం బోధిస్తే, పిల్లలు ఏ పాఠం నేర్చుకుంటారు? "గురువు గౌరవం" అన్న పదం పుస్తకంలోనే మిగిలిపోతోందంటే కారణం ఇక్కడే ఉంది. కలీమ్ లాంటి పదవీ విరమణ కు దగ్గరలో ఉపాధ్యాయులకు న్యాయం దొరకకపోతే, మిగతా ఉపాధ్యాయులు






కూడా క్రమశిక్షణ అనే పాఠం బదులు "కాంటాక్ట్" అనే సబ్జెక్ట్ నేర్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది! విడవమంటే పాముకు కరవమంటే కప్పకు కోపం ... అన్న సంకట స్థితిలో ఆ అధికారి ఉన్నాడేమో కానీ!! డీఈవో అంటే "దాచే ఈవో" కాదు "దిశ చూపే ఈవో" కావాలి! విద్యా వ్యవస్థలో బంధుప్రీతి అనే వ్యాధికి ఇప్పుడే మందు వేయకపోతే, రేపటికి పాఠశాలల్లో న్యాయ పాఠం చదివే విద్యార్థులే కనబడరేమో!

## ఉపాధి హామీ పనులపై సర్వాయిపేట లో గ్రామసభ

### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

**పలమేల నవంబర్ 3 (ప్రజా జ్యోతి)**

భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం సర్వేపేట గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులకు గుర్తింపు కోసం సోమవారం రోజున గ్రామసభను నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా



రాబోయే సంవత్సరంలో చేయబోయే కమ్యూనిటీ మరియు వ్యక్తిగత పనులకు కోసం రైతులు పట్టాదారు పాస్ బుక్ మరియు జాబు కార్డ్ తో పాటుగా దరఖాస్తు చేసుకోవాలని గ్రామసభ హాజరైన ప్రజలకు తెలపడం జరిగింది. గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా ఇండ్లు మంజూరైన ఐదుగురు లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి పత్రం పంపిణీ చేయడం జరిగింది. మంజూరు పత్రలు అందుకున్న లబ్ధిదారులు వెంటనే పనులు మొదలు పెట్టాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి పవన్, ఏపీఓ శ్రీకాంత్, టిఎ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి రాంబాబు హాజరయ్యారు.

## మెడికల్ పీజీ విద్యలో 85శాతం లోకల్ విద్యార్థులకే

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నాడు రెండు జీవోలు జారీ చేసింది. ఈ జీవో కారణంగా ఈ ఏడాది రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 318 మెడికల్ పీజీ, 70 డెంటల్ పీజీ సీట్లు



దక్కనున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వ పీజీ వైద్య కాలేజీల్లో 50 శాతం సీట్లను అఖిల భారత కోటాలో, మిగతా 50 శాతం సీట్లను కన్వీనర్ కోటాలో స్థానికులతో భర్తీ చేస్తున్నారు. తెలంగాణలో ఉన్న 19 ప్రైవేటు పీజీ మెడికల్ కాలేజీల్లో 1511 వరకు సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో సగం సీట్లను కన్వీనర్ కోటా కింద స్థానికులకు కేటాయిస్తున్నారు. మిగతా సీట్లను ఎంక్యూ1, ఎంక్యూ2 (ఎన్ఆర్ఐ), ఎంక్యూ3(ఇన్‌స్టిట్యూషనల్) కోటా కింద భర్తీ చేస్తారు. వీటిలో ఎంక్యూ 1 కింద 25 శాతం సీట్లు ఉండగా.. వీటన్నింటిని ఆలిండియా కోటాకే కేటాయించేవారు. అయితే ఎంక్యూ1లోని 85 శాతం సీట్లను స్థానికులతోనే భర్తీ చేయాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది.

## కొడంగల్ నియోజకవర్గంలో గ్రీన్ ఫీల్డ్ కిచెన్

మొదటిపేజీ తరువాయి..

భోజనం తయారు చేసి అందించేందుకు అక్షయ ఫౌండేషన్ దాదాపు రూ.25 వరకు ఖర్చు పెడుతుంది. ప్రభుత్వం చెల్లించే నిధులకు అదనంగా అయ్యే ఖర్చును అఓయ పాత్ర ఫౌండేషన్ భరిస్తుంది. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) నిధుల సాయంతో ఈ పథకం అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. గత ఏడాది డిసెంబర్ నుంచి ఈ నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో పిల్లలకు బ్రేక్ పాస్ట్ అందించే పథకం విజయవంతంగా అమలవుతుంది. 312 పాఠశాలల్లో దాదాపు 28 వేల మంది విద్యార్థులకు ప్రతి రోజు ఉదయాన్నే అల్పాహారం అందిస్తున్నారు. అన్ని గ్రామాల్లో పిల్లలు, తల్లిదండ్రుల



నుంచి ఈ పథకానికి మంచి స్పందన వచ్చింది. ఈ పథకం దేశంలోనే అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

## కోదండరామ్‌తో మంత్రుల భేటీ

మొదటిపేజీ తరువాయి..

సందర్భంగా మాట్లాడిన మంత్రి వివేక్ వెంకటస్వామి.. తెలంగాణ ఉద్యమంలో కోదండరాం కీలక పాత్ర పోషించారని తెలిపారు. కోదండరాం తెలంగాణ మిలియన్ మార్చ్ లో ముందుండి పోరాటం చేశారన్నారు. నవీన్ యాదవ్ కు టీజేఎస్ మద్దుతూ ఇస్తోందన్నారు. కోదండరాం తమకు మద్దతివ్వడం సంతోషంగా ఉందన్నారు గత ప్రభుత్వ హయాంలో కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నా చేసిందేమీ లేదన్నారు మంత్రి వివేక్. తాము రెండు నెలల నుంచి గల్లీగల్లీ తిరిగి సమస్యలు పరిష్కరించామన్నారు. జూబ్లీహిల్స్ ను రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామని చెప్పారు. ఇటీవలే అజారుద్దీన్ ను మంత్రిని చేశామని..ఆరు నెలల్లోపు ఎమ్మెల్సీగా గెలిపిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 మందిని చైర్మన్ లను చేశాం.. జిల్లాలో మైనార్టీలకు పదవులు ఇచ్చామన్నారు వివేక్.. కోదండరాం పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు మంత్రి అజారుద్దీన్. తెలంగాణ కోసం గొప్ప పోరాటం చేశారన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన తనకు చాలా మంది మద్దతుగా నిలిచారని.. ఇప్పుడు నవీన్ యాదవ్ మద్దతిచ్చి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేయని పని కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు అజారుద్దీన్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు ఇస్తుందన్నారు కోదండరాం. ఎన్నికల తరువాత కూడా కాంగ్రెస్ తో కలిసి పని చేస్తామన్నారు. జూబ్లీహిల్స్ లో జన సమితి నాయకులు పూర్తిగా కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. తాము కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని తీర్మానం చేశామన్నారు కోదండరాం.

# జనం మెచ్చిన నాయకుడు

## తండ్రికి తగ్గ తనయుడు తుమ్మల యుగంధర్

### అనతి కాలంలోనే ప్రజల గుండెల్లో నిలిచిపోయిన యువనేత తుమ్మల యుగంధర్

### సమస్యల, పరిష్కార సాధనలో చతురత

### సమయ స్ఫూర్తిలో నైపుణ్యం

### మాట ఇస్తే మడమ తిప్పని యువ నాయకుడు

### సేవే లక్ష్యం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నడిచే యువనేత



**రాజకీయ చైతన్యం గల ఖమ్మం జిల్లా గుమ్మంలో నాయకుల నాయకత్వ లక్షణాలను సుదీర్ఘంగా కొనసాగించగల సత్తా,జనం గుండెల్లో తరతరాలుగా నిలిచిపోగలిగే చరిష్మాతో పాటు ఖమ్మం రాజకీయ చరిత్రలో తరతరాలుగా నిలిచిపోయే ఏకైక పేరు తుమ్మల నాగేశ్వరరావు. రాష్ట రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన తుమ్మల నాగేశ్వరరావు తనయుడు గానే కాకుండా తండ్రి వారసత్వ రాజకీయ లక్షణాలను, ప్రజలకు అండదండగా ఉండే తత్వాన్ని సమస్య అంటే సాధించేదాకా పట్టువదలని విక్రమార్కుడిలా సామాజిక అభివృద్ధితో పాటు, మౌలిక వసతులు కల్పించడం, ప్రజలకు అందుబాటులో ఉండటం తద్వారా నిరుపేద ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా ఉండడానికి కావలసిన పరిస్థితులును కల్పించడం, కాలానుగుణంగా కావలసిన మార్పులు, చేర్పులు దగ్గర ఉండి చేయించడం తో పాటు, పనులు సాధనకు కావలసిన కృషిని కలవాల్సిన అధికారులను సమన్వయం చేసి,చేయాల్సిన పనులను సకాలంలో దగ్గర ఉండి చేయడంలో నిత్య కృషీవలుడుగా అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజల సమస్యను తన సమస్యగా భావించి జరగాల్సిన న్యాయాన్ని సత్వరం చేయించగలిగిన నైపుణ్యం ఉన్న యువ నాయకుడు తుమ్మల యుగంధర్.**

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి.** నగరంలో నాయకత్వ పటిమతో జనం




గుండెల్లో ఉన్న యుగంధర్,సమస్య అంటే సాధనకు, పరిష్కారానికి మొట్టమొదటిగా ప్రజలకు గుర్తొచ్చే పేరుగా ప్రసిద్ధి గాంచాడు. క్యాంపు కార్యాలయంలో నిత్యం అందుబాటులో ఉండటం, పార్టీ కార్యకలాపాలు, తండ్రి మంత్రిగా అనేక పనుల్లో బిజీగా ఉన్నా నియోజకవర్గంలో ఉన్న ప్రతి పనిని చేస్తూనే సామాజిక మాధ్యమాలలో ఫలాన కష్టం అన్నా అని ట్యాగ్ చేసినా పొద్దు పొడిచే లోపు అక్కడ వాలి పోవడం నిత్య కృత్యంగా అలవర్చుకున్నాడు. అలా సామాజిక కార్యకమాలులో భాగంగా ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో రోజు స్కూల్ కి వెళ్ళే దూరప్రాంత విద్యార్థుల కు ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్ ద్వారా గుర్తించి ఆ విద్యార్థులకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ సహకారంతో ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో సైకిళ్ళు పంపిణీ చేసి వారి చదువుకు ఆటంకం లేకుండా చేశారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ఇంటెన్సివ్ కేర్ లో ఏసీలు , స్కానింగ్ యంత్రం పని చేయడం లేదని తెలిసిన వెంటనే స్వయంగా పరిశీలించి,అప్పటికప్పుడు మాట ఇచ్చి సంబంధించిన అధికారులతో మాట్లాడి ఉదయం వరకు వాటిని అమర్చేలా చేసిన మనసున్న మహారాజు తుమ్మల యుగంధర్. అలా చేయడం వలన ప్రజలు,రోగులు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే గత సంవత్సరం వచ్చిన మున్నేరు వరదలకు రెండు రోజుల క్రితం వచ్చిన వరదలకు నిరాశ్రయులైన కుటుంబాలకు, పేద విద్యార్థులకు సుమారు పన్నెండు వేల మంది విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టి,తుమ్మల



ప్రజా సేవా కార్యక్రమాల వారసులుగా, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడిగా తుమ్మల యుగంధర్ విరామం లేకుండా రేపటి పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంలో భవిష్యత్ కు అండగా నిలవడం గొప్ప విషయంగా ముంపు ప్రజలు కొనియాడారు. ఇటీవల "మన తుమ్మల మన ఖిల్లా " పేరుతో చారిత్రక నేపథ్యం ఉన్న ఖిల్లా పరిసర ప్రాంతాల్లో ఖిల్లా శుభ్రత కార్యక్రమంకి పిలుపునిచ్చి స్వయంగా శుభ్రతను చేసి మాటల మనిషి కాదు చేతల మనిషినని నిరూపించుకోవడం విశేషం. తండ్రి నేర్పిన రాజకీయ పాఠాలు, తండ్రి చేసిన మంచి పనుల నుండి స్ఫూర్తి పొందిన యుగంధర్. సేవే లక్ష్యంగా,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నడుచుకుంటున్నాడు. నిజమైన విశ్వసనీయతతో వినమ్రతతో జిల్లా వ్యాప్తంగానే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ రకాల ప్రజల



సమస్యలును తన నిర్దిష్టమైన ప్రణాళికతో పరిష్కరించడంలో ముందున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం,విధేయత,తండ్రి బాటలో నడుస్తూ ఉండటం తమ తల్లిదండ్రులుకు తనయుడిగా జన్మించడం తన పూర్వ జన్మ సుకృతంగా భావించాడు. అవసరాలకు చప్పట్లు, జేజేలు కొట్టే కార్యకర్తలు కాకుండా అందుబాటులో ప్రజలకు ఉంటూ సేవే లక్ష్యంగా భావించే కార్యకర్తలను, యువకులను తన అనుచరులుగా కలిగి ఉండటం డాక్టర్ తుమ్మల యుగంధర్ వ్యక్తిత్వం. నాయకత్వ పటిమకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. తన కార్యాలయంలో ప్రజా జ్యోతి ప్రతినిధి పలకరించగా సేవా కార్యక్రమాలు చేయడంలో ముందుంటూ, ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తిగా ఉండటమే నా కర్తవ్యంగా, ప్రజల సంతోషంమే తన సంతోషంగా తుమ్మల యుగంధర్ సంభోదించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967